# క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి



2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 04, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు



అందుకే వరద బీభత్సం

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అక్రమణలో ఉన్న

సాగర్ భూములను హరీశ్ విడిపించాలి

మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్ చాట్



# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చెరువులు, నాలాలు కబ్జా

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో చెరువులను నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్లనే ప్రభుత్వం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వరదలు ముంచెత్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు.

అక్రమ అనుమతులతో మంత్రుల స్థాయి వాళ్లే చెరువులను ఆక్రమించారని రాష్ట్ర వ్యాప్తంగా గొలుసుకట్టు చెరువులు ఉండేవని అక్రమణల వల్ల వర్షపునీరు వెళ్లే మార్గాలను మూసివేయడంతోనే ఈ నష్టం జరుగుతోందన్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా అక్రమణలను గుర్తించి అక్రమణలను గుర్తించి అవసరం అనుకుంటే అలాంటి ఆక్రమణలు తొలగిస్తామన్నారు. హైదరాబాద్‌లో హైడ్రాతో అలాంటి అక్రమ నిర్మాణాలనే తొలగిస్తున్నామని సీఎం చెప్పారు. ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అక్రమణల వల్ల సాగర్ భూములను హరీష్‌రావు విడిపించాలని కోరారు. అజయ్ ఆయన అమ్యాయుల అక్రమణలతో సాగర్ భూములు చెరువులను ఆక్రమించడం వల్లే ఖమ్మంలో ఈ పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ వరద బీభత్స నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ, ఏపీలో నష్టం జరిగినందున జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రానికి లేఖ రాశామని, ఇంకా అక్కడి నుంచి స్పందన రాలేదని చెప్పారు. ప్రధాని సానుకూలంగా స్పందిస్తారని భావిస్తు న్నామన్నారు. లేకపోతే కేంద్రాన్ని కలుస్తామన్నారు. రూ.5438 కోట్లు ప్రాథమిక నష్టం జరిగినట్లు అంచనా వేసి

2 లో..

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీఎం

అశ్విని సోదరుడికి ఉద్యోగం

కుటుంబానికి ఇల్లు

ఆర్థికంగా చేయూత

కుటుంబానికి అండగా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి



కారేపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త : బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మృతి చెందిన యువ సైంటిస్ట్ అశ్విని సోదరుడికి ఉద్యోగం కుటుంబానికి ఇల్లు సమకూరుస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి



వరద బాధితులను ఓదార్చిన మాజీ మంత్రులు

నిత్యవసర సరుకులను అందజేసిన హరీష్‌రావు, సబిత ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, పువ్వాడ

# బరువెక్కిన గుండెకు బీఆర్ఎస్.. భరోసా



2వ పేజీలో...

ఖమ్మం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: ఆకాల వర్షాలతో వరద భీభత్సానికి ఖమ్మం అతలాకుతలమైంది. జనజీవనం స్తంభించిపోయింది. వరదల దాటికి జనం నిరాశ్రయులయ్యారు. కట్టుబట్టలే మిగిలాయి. సర్వం కోల్పోయి ఆనాధాలుగా మిగిలిన ప్రజలను ఓదార్చేందుకు బరువెక్కిన గుండెకు భరోసా కల్పించేందుకు బీఆర్ఎస్ మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డిలతో కూడిన బృందం బాధితులను పరామర్శించి ఓదార్చారు.

వరదల వల్ల లక్షన్నర ఎకరాల

# పంట నష్టం

నాలుగు లక్షల ఎకరాలకు పెరిగే అవకాశాలు

రైతులకు అందుబాటులో విత్తనాలు ఎరువులు

వరద బాధితులకు 10కేజీల బియ్యం

వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన చర్యలు

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



2వ పేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

-తొమ్మిది మంది మావోయిస్టులు మృతి

-మృతుల్లో ఆరుగురు మహిళలు

-లోహగావ్ అడవుల్లో ఘటన

చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దంతెవాడ బీజాపూర్ అటవీ ప్రాంతంలోని లోహగావ్ పురెంగల్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో ఆ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళ్ళిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురు మద్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో తొమ్మిది మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఆరుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఎదురు కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసు బలగాలకు మావోయిస్టు మృతదేహాలతో పాటు ఆయుధాలు, మందుంగుండు సామాగ్రి,

2వ పేజీలో...

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చెరువులు నాలాలు కబ్జా

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రానికి నివేదించామని రూ.2వేల కోట్లు తక్షణ సాయం చేయాలని ప్రధానిని కోరామన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక్క రోజులోనే 42 సెంటీమీటర్ల వర్షం పడిందని గత 75 సంవత్సరాలలో ఇంత వర్షం పడలేదని సీఎం చెప్పారు.అంతటి విపత్తు జరిగినా ప్రాణనష్టాన్ని తగ్గించడం అంటే అది ప్రభుత్వ ముందు చూపేనన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువుల్లో మట్టిని అమ్ముకునేందుకు మిషన్ కాకతీయ చేపట్టారని రేవంత్‌రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ అనేదే కమీషన్ కాకతీయ అని దివంగత నాయిని నర్సింహారెడ్డి అసెంబ్లీలో చెప్పారన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు పటిష్టం చేశామని బీఆర్ఎస్ లీడర్లు చెప్పారని, మరి గతంలో తెగని చెరువులు ఇప్పుడు ఎందుకు తెగుతున్నాయని ప్రశ్నించారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యత గల ప్రభుత్వంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష నేతకు బాధ్యత లేదు. కాబట్టి ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని విమర్శించారు. కేసీఆర్‌ను ప్రజలు చూసి చాలా రోజులైందని ఆయన ప్రజల్లో లేరన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం లేదనే భావిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు స్థానం లేదన్నారు. బీఆర్ఎస్ దండుపాళ్యం దొంగలముఠా అని మొదటగా గుర్తించింది ఖమ్మం ప్రజలేనని చెప్పారు. అందుకే 2014,2018,2023 ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క స్థానమే ఇచ్చారన్నారు.ఖమ్మంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రజల్లో ఉండి రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొన్నారని చెప్పారు. బాధితులకు తక్షణ సాయంగా రూ.10వేల చొప్పున ఇస్తున్నామని, మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ప్రకటించామన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున అందిస్తామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరానికి రూ.10వేలు చొప్పున పంట నష్ట పరిహారం ప్రకటించి ఇవ్వకుండా మోసం చేస్తే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.18కోట్లు రిలీజ్ చేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో నాలుగు విడతల్లో బీఆర్ఎస్ చేసిన రూ.లక్ష లోపు రుణమాఫీ రూ.13వేల కోట్లు అయితే తమ ప్రభుత్వం 27రోజుల్లోనే 22లక్షల మంది రైతుల అకౌంట్లలో రూ.18వేల కోట్లు జమ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటగా రూ.650 కోట్లతో మున్నేరు రిటైనింగ్ వాల్‌కు టెండర్లు పిలిచామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 33 అడుగుల ఎత్తు ఉండేలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు మొదలయ్యాయని ప్రస్తుతం అంతకంటే ఎత్తులో వరదలు వచ్చినందున ఇంజనీర్లతో చర్చించి సాంకేతికంగా స్టడీ చేసిన తర్వాత ఎత్తు పెంపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు.రాష్ట్రంలో వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని బీజేపి ఎంపీ ఈటెల రాజేందర్ డిమాండ్ చేస్తున్నారని కేంద్రం నుంచి రూ.25లక్షల చొప్పున పరిహారం ఇప్పిస్తే మరో 25లక్షలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఎనిమిది ఎంపీ స్థానాలు, బీజేపికి ఎనిమిది ఎంపీ స్థానాలు గెలిపించినందున 50శాతం పరిహారం కేంద్రం నుంచి ఈటెల తీసుకురావాలని సూచించారు. వర్షాల కారణంగా నష్టం అంచనా త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని సీఎం తెలిపారు. పూర్తినివేదికలు అందిన తర్వాత నష్టపరిహారంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తాత్కాలిక ఉపశమన చర్యల కోసం వరద బాధిత కుటుంబాలకు రూ.10వేల చొప్పున ప్రకటించామన్నారు.ఈ చిట్ చాట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీఎం

సభ్యులను ఓదార్చి భరోసా కల్పించారు. దశదిన కర్మ అనంతరం సీఎంఓ కార్యాలయానికి రావాలని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయ సహకారాలు ఉంటాయన్నారు అశ్విని శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సంస్థ నుండి సంబంధిత పత్రాలను తీసుకోరావాలని వాటిని పరిశీలించిన తర్వాత అందుకు సమానమైన ఉద్యోగాన్ని కుటుంబంలో ఒకరికి అందించేందుకు ప్రభుత్వం పరిశీలన చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనకు విచారణ వ్యక్తం చేస్తున్నానని ప్రభుత్వపరంగా ప్రమాద బాధితులకు అందించే సహాయాన్ని త్వరితగతిన కుటుంబానికి అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా, ఇల్లందు, డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కోరం కనకయ్య, రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ప్రభుత్వ సలహాదారు, వేం నరేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు రాం౽ండ్డి గోపాల్ రెడ్డి, రాంరెడ్డి చరణ్ రెడ్డి, బోర్రా రాజశేఖర్, మండలాధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పగడాల మంజుల, బానోత్ రామ్మూర్తి నాయక్, దుగ్గినేని శ్రీనివాసరావు, సర్సింగ్ శ్రీనివాసరావు, పెద్ద బోయిన ఉమాశంకర్, సురేందర్ మనియర్, అడ్డగోడ ఐలయ్య, గుగులోతు భీముడు హీరో లాల్ ధారావత్ వినోద్, భానోత్ హారాలాల్, మల్లెల నాగేశ్వరరావు, గూగుల్ శ్రీను నాయక్, ఆంగోత్ ఈశ్వరి బాయ్, మేదర్ టోనీ, నాగవేణి, పప్పుల నిర్మల, మర్సకట్ల రోశయ్య పాల్గొన్నారు.

# క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి

**-నేడు సాయంత్రానికి మరింత పెరిగే అవకాశం**

**-ఎడతెరిపి లేకుండా గోదావరి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు**

**-అప్రమత్తమైన అధికార యంత్రాంగం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మంగళవారం క్రమక్రమంగా పెరుగుతూ అర్ధరాత్రికి మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలియజేశారు. మహారాష్ట్రలోని నాందేడ్, లాథూర్, బీదర్, ఉస్మానాబాద్, వర్భానీ, తెలంగాణలోని అదిలాబాద్, నిర్మల్, నిజమాబాద్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాలలో విస్తారంగా వర్షాలు కురవడంతో గోదావరి ఉపనదులైన మంజీరా, పెన్‌గంగా నదుల నుంచి భారీగా గోదావరిలోకి వరద నీరు చేరుతుంది. అదేవిధంగా మంచిర్యాల వద్ద కడెం ప్రాజెక్టు, లక్ష్మీబ్యారేజీ, సరస్వతి బ్యారేజీ, మేడిగడ్డ ప్రాజెక్టులకు వరద నీరు భారీ స్థాయిలో చేరుకోవడంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువన గల గోదావరిలోకి నీటిని విడుదల చేశారు. దీంతో భద్రాచలం వద్ద నిలకడగా ఉన్న గోదావరి మంగళవారం ఉదయం 28.3 అడుగులకు చేరుకోగా క్రమంగా పెరుగుతూ మంగళవారం రాత్రి 10 గంటలకు 41 అడుగులకు చేరింది. గోదావరి పరివాహక ప్రాంతాలలో పర్యటిస్తూ సిబ్బందికి, ప్రజలకు పలు సూచనలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎగువ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి మరింత పెరిగే అవకాశం ఉండడంతో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్‌లు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. గోదావరి ముంపు గురయ్యే కాలనీలలో మోటార్లను సిద్ధం చేశారు. స్లూయిస్‌లు పటిష్ట పరచాలని ఇరిగేషన్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. వరద ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వచ్చేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు ఐటిడిఏ పీవో బీ.రాహుల్ తెలియజేశారు. గిరిజన గ్రామాలలోని వరద ముంపునకు గురయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని, అలాగే గ్రామాలలోని ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయం భద్రాద్రికొత్తగూడెం 9392919743, భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743232444, 7981219425 వరదల కంట్రోల్ రూం నెంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ పట్టణంలోని ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కొత్తకాలనీలో పర్యటించి వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, కాలనీలోకి వరద నీరు చేరిన వెంటనే సంబందిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు అన్నారు. గోదావరి వరద నీరు వేగంగా పెరుగుతుందని, కావున ఎవ్వరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100కు గాని లేదా 8712682106 నెంబర్‌కు కాల్ చేయాలని, కాలనీ వాసులకు ఏఎస్పీ సూచించారు. అనంతరం కరకట్ట వద్ద ఉన్న విస్తా కాంప్లెక్స్‌తో పాటు గోదావరి స్నాన ఘట్టాలను ఆయన పరిశీలించి గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. గోదావరి నదిలో స్నానం చేసేందుకు అనుమతించవద్దని అదికారులకు తెలిపారు. అదేవిదంగా గోదావరి వరద ఉధృతిని తిలకించేందుకు ఎవరిని అనుమతించవద్దని టౌన్ పోలీసులను ఆయన ఆదేశించారు.

# బరువెక్కిన గుండెకు బీఆర్ఎస్ భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం ఖమ్మంరూరల్ మండలంలోని పోలేపల్లి పంచాయితి రాజీవ్ గృహకల్ప వరద బాధితులను కలిసి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులు ఎస్‌కె.రజియా, కొండవీటి జ్యోతి పలువురు మహిళలను కలిసి వరద దాటికి జరిగిన నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని అన్ని గృహాలను కలియ తిరిగి బాధితులను ఓదార్చారు. సర్వం కోల్పోయి నిరాశ్రయులైనా బాధితులకు బియ్యం,పప్పు,చింతపండు, ఇతర నిత్యావసరాలను పంపిణీ చేశారు. అనంతరం ఖమ్మం నియోజకవర్గంలోని కాల్వొడ్డు బొక్కలగడ్డ ప్రాంతంలో పర్యటించి వరద తాకిడి ఏ మేరకు జరిగింది ప్రజలకు జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు.ఈ విపత్కర పరిస్థితుల్లో తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు మీ వద్దకు వచ్చామని స్వయంగా కలుసుకొని మిమ్మలను ఓదార్చేందుకు మీచెంతకు రావటం జరిగిందని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. జరిగిన విపత్కర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు బాధితులకు అందించి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన ప్రభుత్వం ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం వారికి చేదోడుగా లేకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని వారికి ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్‌శ్రేణులు వరద బాధితులకు అండగా ఉండాలని తమకు తోచిన సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

**- మాజీ మంత్రుల వాహనాలపై కాంగ్రెస్ రాళ్లదాడి -**

వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్,జగదీశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి ప్రయాణిస్తున్న వాహనాలపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లదాడి చేశారు. అడ్డు వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్త సంతోష్‌రెడ్డిపై దాడిచేయడంతో అతను కాలు విరిగి తీవ్ర గాయాలుపాలయ్యాడు. అతనితో పాటు మరికొందరికి గాయాలయ్యాయి. అక్కడే ఉన్న పోలీసులు ఆందోళన కారులను అడ్డుకున్నారు. మరింత ఆందోళన జరగకుండా ఉండేందుకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మాజీ మంత్రులను వారి వాహనాలను కార్యకర్తలను,పోలీసులు సురక్షితంగా బయటకు తరలించారు. గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తలను ఆస్పత్రికి తరలించారు.

**- పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు -**

కాంగ్రెస్ కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడి తమపై హత్యాయత్నానికి పాల్పడ్డారని అడ్డు వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్త సంతోష్‌రెడ్డిపై దాడి చేసి కాలు విరగొట్టారని మరికొంతమందికి గాయాలయ్యాయని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితరులు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తుంటే ఓర్వలేక కొంత మంది కాంగ్రెస్ గుండాలు రాళ్లదాడికి పాల్పడ్డారని ఆరోపించారు.

# లక్షన్నర ఎకరాల పంట నష్టం

**ఖమ్మం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 1లక్ష 53వేల278 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని ఇది మరింత పెరిగి నాలుగు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగేందుకు అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వందేడ్లలో ఎప్పుడురానటువంటి భారీ వర్షాలు అతి తక్కువ సమయంలో కురిశాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరం 1కోటి 18లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగులో ఉన్నాయని వీటిల్లో వరి 55.66 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 5.5లక్షల ఎకరాలు, కందులు 4.74లక్షల ఎకరాలు,సోయ చిక్కుడు 3.94లక్షల ఎకరాలు, పత్తి 42.90లక్షల ఎకరాలు సాగులో ఉన్నాయని దురదృష్టవశాత్తు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1వ తేది వరకు కురిసిన భారీ వర్షాలకు పరివాహక ప్రాంతాలు జలమయమై తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులను పంపించి పంట నష్టం వివరాలు సేకరించాలని ఆ సమాచారం అందిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఖమ్మంలో అపారమైన నష్టం సంభవించిందని వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్యం,తాగునీరు, విద్యుత్ వంటి అంశాలపై దృష్టి కేంద్రికరించినట్లు వెల్లడించారు. ఖమ్మంనగరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులను సిబ్బందిని పంపి నీటి ట్యాంకర్ల ద్వారా బాధితులకు అవసరమైన నీటిని అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అదే విధంగా విద్యుత్ పునరుద్దరణ 24 గంటల నీటి సరఫరా, త్రాగునీటిని ప్రజలకు అందేలా రంగంలోకి దింపినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి అధికారులను రప్పించి బాధిత ప్రాంతాల్లో చర్యలు తీసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. రేషన్‌కార్డు ద్వారా తక్షణం బాధితులకు 10కేజిల బియ్యం అదే విధంగా 10వేల పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ప్రతి ఒక్కరికి రెండు జతల బట్టలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్టిఫికేట్లు పోయిన వారికి రెవిన్యూ అధికారులను రప్పించి స్థానికంగానే సర్టిపికేట్లు ఇవ్వనున్నామని బోర్డు లేదా యూనివర్శిటిల నుంచి సర్టిపికేట్లు అవసరం ఉంటే రాష్ట్ర స్థాయిలో సంబంధిత అధికారులతో సంప్రదించి న్యాయం చేస్తామని ఎవరు కూడా అధైర్యపడవద్దని తెలిపారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

నిత్యావసర వస్తువులు, కిట్ బ్యాగులు లభించాయి. ఈ ఎన్‌కౌంటర్‌పై బస్తర్‌రేంజి డీఐజీ సుందర్‌రాజన్ మాట్లాడుతూ .. మృతులు పశ్చిమ బస్తర్ డివిజన్ దర్భా కమిటీకు చెందిన వారని, ఎన్‌కౌంటర్ ప్రాంతంలో 303 రైఫిల్స్ ఎల్ఎల్ఆర్ బీజీఎల్ లాంఛర్ 12 బోర్ రైఫిల్స్, 315 బోర్ రైఫిల్ భారీ మొత్తంలో ఆయుధ సంపత్తిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఎదురుకాల్పుల్లో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్స్ సీఆర్‌పీఎఫ్ 111 230 కార్బ్స్ యంగ్ ప్లాటూన్ సంయుక్త పోలీసులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# వరద బాధితులకు వస్త్రాలు పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలో వరద దాటికి నిరాశ్రయులైన బాధితులు ఖమ్మంలోని మహిళా డిగ్రీ కళాశాలలోని పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు ఉపాధ్యాయ భార్య భర్తలు బానోతు గోపి, కస్తూరిబాయి స్పందించి బాధితులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. సర్వం కోల్పోయి కట్టు బట్టలతో ఇండ్లు విడిచి పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు తమ వంతు భరోసా కల్పించేందుకు వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు తమ వంతు చేయూతను అందించారు. స్వచ్ఛంద సంస్థలు వివిధ రకాల సంస్థలు ఉపాధ్యాయులు,ఉద్యోగులు,వ్యాపార సంస్థలు స్పందించి తమకు తోచిన రీతిలో బాధితులకు అండగా ఉండాలని గోపి,కస్తూరిబాయి విజ్ఞప్తి చేశారు. వారి చేసిన



స్ఫూర్తిని పలువురు అభినందించారు.

# లొంగిపోయిన మావోయిస్టులకు చెక్కులు అందజేసిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**

కాలం చెల్లిన నిషేదిత మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక, మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల వేదింపులు తట్టుకోలేక ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళ సభ్యులతో పాటు మరో ఏడుగురు మిలీషియా, కమిటీ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మంగళవారం చెక్కుల రూపంలో రికార్డులు అందజేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి వారు మెరుగైన జీవితాన్ని గడిపే విధంగా కృషి చేఉయడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన సీపీఐ మావోయిస్టులు కేవలం తమ ఉనికి కోసమే అమాయకులైన ఆదివాసీ ప్రజలకు మాయ



మాటలు చెప్పి బలవంతంగా పార్టీలోకి చేర్చుకొని వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తు న్నారని అన్నారు. లొంగిపోయి సాధారణ జీవితం గడపాలనుకునే మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు తమ బందుమిత్రుల ద్వారా కానీ, సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో కానీ, పోలీసు అధికారుల వద్ద కానీ లొంగిపోవచ్చని చెప్పారు. వారికి పోలీసులు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్, దుమ్ముగూడెం సీఐ అశోక్, ఎస్సై వెంకటప్పయ్య పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## భార్యను హత్యచేసిన భర్త

### - కేసునమోదు చేసిన పోలీసులు

**పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**



మండలంలోని సంగం గ్రామంలో మంగళవారం ఓ దారుణ హత్య జరిగింది. భర్తే భార్యను హత్యచేసి పరారయ్యాడు. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉంది... పాల్వంచ సంగం గ్రామానికి చెందిన కాయిత రాధకు మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన రాముతో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక బాబు, పాప ఉన్నారు. అయితే మృతురాలి భర్త తనపై అనుమానంతో పెండ్లి అయిన మూడు నెలల నుంచి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని మృతురాలు ఆగస్టు 30వ తేదీన సంగం గ్రామంలోని తన పుట్టింటికి వచ్చింది. అయితే ఈ నెల 1వ తేదీన రాము సంగం గ్రామానికి వచ్చాడు. 2వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో అందరూ పడుకొని ఉండగా పథకం ప్రకారం మృతురాలి ముఖంపైన తలదిండుతో నొక్కి మెడ పిసికి చంపి పారిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించగా రాధ మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భర్తే హత్యచేసి పారిపోయాడని ఫిర్యాదు చేయడంతో పట్టణ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

**చింతకాని, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త ః**





రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలిద్దరూకు గాయాలు పాలైన సంఘటన మండల పరిధిలోని రామకృష్ణాపురం శివారులో ధంసలాపురం వాగు దగ్గర మంగళవారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపన వివరాలు మేరకు రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వరరావు గుర్రం వసంత మంగళవారం ఉదయకాల సమయంలో ఖమ్మం సుతారి పని నిమిత్తం వెళ్లి తిరిగి సాయంత్రం సమయంలో ఇంటికి వస్తుండగా దమ్సలపురం వాగు దగ్గర కు రాగానే ఇటీవలే కురిసిన వరదలు వలన రోడ్డుపై ఒంద్రు మట్టి పేరుకుపోయి ద్విచక్ర వాహనం జారీ కింద పడిపోవటంతో గాయాలు పాలయ్యారని స్థానికులు తెలిపారు ఈ ఘటనలో భార్య గుర్రం వసంత తల వెనుక భాగం బలంగా తగలడం తో పరిస్థితి విషమంగా ఉందని వారు తెలిపారు క్షతగాత్రులను 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి

**కరకగూడెం,ప్రభాతవార్తః**

మద్యానికి బానిసై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.కరకగూడెం ఎస్ఐ ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎస్ సాంబయ్య (40)గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు.ఈ క్రమంలో ఇటీవల కాలుకు గాయం కావడంతో ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేసిన అతను తీవ్ర అనారోగ్యానికి గురై ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతునికి ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**

స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టూటౌన్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించగా రామ వరం ఏరియాల నెహ్రూబస్తీలో పీడీఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. నెహ్రూబస్తీకి చెందిన యాకూబ్‌పాషా ఇంటి వద్ద ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పగడాల నగేష్, సిద్దల కాంతారావు, హరీష్, ఆదర్స్, కేలోత్ సక్రియ, రామవరానికి చెందిన యాకూబ్ పాషాలను అదుపులోకి తీసుకున్నారు. ఒక అశోక్ లేలాండ్ వాహనం ట్రాలీ, ఒక బొలేరో వ్యాన్, బలెనో కారును స్వాధీనం చేసుకున్నారు. 57 క్వింటాళ్ల బరువు ఉన్న 114 పీడీఎస్ రైస్ బ్యాగులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ సుమారు రూ.1,48,200 ఉంటుందని తెలిపారు. టూటౌన్ సీఐ రమేష్ పూర్తి వివరాలను మీడియాకు వివరించారు.

## పశువుల హాస్పటల్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

### -రూ.4లక్షల ఆస్తి నష్టం



**చర్ల ప్రభాతవార్త:**

చర్ల పట్టణ కేంద్రంలోని పశువుల హాస్పిటల్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సమయంలో సిబ్బంది హాస్పటల్‌లో ఉండగానే జరగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో సిబ్బంది. గ్రామస్తులు యువత వెంటనే స్పందించి లోపల గల మందులను ఫర్నీచర్‌ను బయటకు తీసుకు వచ్చి మంటలను అదుపు చేసారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. సుమారు రూ.4లక్షల మందులు దహనం అయ్యాయని సిబ్బంది తెలిపారు.

# అదనపు కట్నం వేదింపులతో వివాహిత ఆత్మహత్య

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**

అదనప కట్నం కోసం భర్త, అత్తామామలు వేదించడంలో వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... మండలంలోని రేగళ్ల గ్రామానికి చెందిన భూక్యా అరుణ్‌కుమార్‌కు అదే గ్రామానికి చెందిన జ్యోతి (28)తో గత ఏడాది వివాహం జరిగింది. ఏడాది కాలంలోనే తరచూ గొడవలు, పంచాయతీలు జరుగుతున్నాయి. అయితే అధనపు కట్నం కోసం భర్త, అత్తామామలు వేదించడంతో తట్టుకోలేక తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ నేపద్యంలో సోమవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై



మృతురాలి తల్లిదండ్రులు లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు భర్త అరుణ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వర్షానికి కూలిన వృద్ధురాలి ఇల్లు



**కొణిజర్ల, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త ః**

అల్పపీడన ప్రభావంతో గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఓ వృద్ధురాలి ఇల్లు కూలడంతో పెను ప్రమాదం తప్పడమే కాక నిరాశ్రయురాలైన సంఘటన చిన్న మునగాల గ్రామంలో చోటుచేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది మండల పరిధిలో చిన్నమునగాల గ్రామంలోనే వందేళ్ల



పైబడిన పెద్ద వయసు కలిగిన శతాధిక వృద్ధురాలైన పాపగంటి లక్ష్మి వయసు 103 మట్టితో నిర్మించిన పూరిగుడిసెలో నివాసం ఉంటుండగా అది కాస్త వర్షానికి తడిసి శనివారం రాత్రి సమయంలో ఒక్కసారిగి కుటడడంతో పెను ప్రమాదం తప్పింది. ముందే ఓ ప్రక్క కూలడంతో గమనించి బయటికి వచ్చే సరికి పూర్తిగా కూలినది బాధితురాలు తెలిపింది. ఆ వృద్ధురాలు నివాసం ఉంటున్న ఆ ఒక్క పూరి గుడిసె కాస్త కూలడంతో నిరాశ్రయురాలైంది.. మా గ్రామానికి పెద్దదిక్కుగా ఉన్న వృద్ధురాలుని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# మా పాఠశాల తలుపులు తెరిచారు ..!

**-పాఠశాల తెరుచుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల ఆనందం**
**-పాఠశాలకు డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయురాలు నియామకం**
**-కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
గత కొన్ని నెలలుగా లక్ష్మీనగరం గ్రామంలోని సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల మూతపడడంతో ఆ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు. తమ పిల్లలకు ప్రాథమిక విద్య అందక ప్రైవేటు పాఠశాలకు పంపడానికి ఆర్థిక వనరులు లేక సతమతమవుతున్న తరుణంలో "పాఠశాల తలుపులు తియ్యరు .. ప్రభుత్వానికి ఇవ్వరు" అనే శీర్షికన వార్త పత్రికలో కథనం వచ్చింది. దీంతో ఆ గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కలిసి పత్రికలో వచ్చిన కథనాలను విద్యార్థులు పడుతున్న బాధలను ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం పాఠశాల తలుపులు తెరుచుకున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులలో ఆనందం వెల్లువెరిసింది. తమ విన్నపాలను పరిగణలోకి తీసుకుని సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ పాఠశాల తెరిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో పాఠశాల పునఃప్రారంభం అయ్యిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య ఆధ్వర్యంలో డిప్యూటేషన్‌పై ఆ పాఠశాలకు ఒక ఉపాధ్యాయురాలిని నియమించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల తెరుచుకోవడంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపించారు. పిల్లలతో తల్లిదండ్రులకు కూడా పాఠశాలకు వచ్చి తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు. సకాలంలో స్పందించి పాఠశాల పునఃప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టిన కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఇదిలా ఉండగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు దుమ్ముగూడెం జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రామారావు, పర్ణశాల జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌లు పాఠశాలను పునఃప్రారంబించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థుల కోసం లక్ష్మీనగరం యూత్ సభ్యులు వాటర్ క్యాన్, డస్ట్‌బీన్, పెన్సిల్స్, చాక్‌పీసెస్ తదితర సామాగ్రిని ఉచితంగా పాఠశాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, వీరేందర్, అన్వర్, వేమన, గోరవల్లి శ్రీను, ఎండీ భేగ్, నటరాజ స్వామి, డింగి కన్న, సందీప్, నగేంద్ర, వెంకటేష్, మురళి, శిరపు శివ, శ్రీధర్, పవన్, శిరపు అప్పలరెడ్డి, బత్తుల శోభన్, శ్రీహరి, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## జనవాసాల మధ్య సెల్‌టవర్ నిర్మించవద్దని ఎమ్మెల్యే వినతి

**తక్షణమే టవర్ పనులను ఆపాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని జగదీష్‌కాలనీలో సెల్ టవర్ నిర్మించేందుకు సెల్ కంపెనీ స్థానికుల అనుమతి లేకుండా ప్రయత్నించగా సెల్ టవర్ నిర్మానం ఆపాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, మండల తహసిల్దార్, గ్రామపంచాయతీ ఈవోకు స్థానికులు సీపీయం పార్టీ నాయకుల సమక్షంలో వినతిపత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం బాధితుల సమక్షంలోనే గ్రామపంచాయతీ ఈవోకు ఫోన్ చేసి తక్షణమే సెల్ టవర్ పనులను నిలిపివేయాలని ప్రజల సమ్మతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగదీష్‌కాలనీ ప్రజలు అంబోజిరత్నం, నాగమణి, బోడ మణి, గడ్డం శివ, హరీష్, మహేష్, సుశీల, కనకరత్నం, ప్రియాంక, వసంత, ముత్యాలు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

**-ఎస్సై రాజేష్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
వినాయక చవితి మండపాల ఏర్పాటు చేసుకునే వారు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై రాజేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండపాలు ఏర్పాటు చేసుకునే కమిటీ సభ్యులు తప్పనిసరిగా హెచ్‌టీటీపీఎస్://పోలీస్‌పోర్టల్.టీఎస్‌పీవోఎంఐసీఈ.జీవోవి.ఇన్/ఇన్‌డెక్స్.హెచ్‌టీఎం చూపిన పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని తెలిపారు. విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా రోడ్ల మీద మండపాలు ఏర్పాటు చేయొద్దని సూచించారు. నిర్వహకులు మండపాల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు విధిగా చేపట్టాలని తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## గోదావరి కరకట్ట స్లూయిస్‌లను పటిష్ట పరిచిన సిబ్బంది

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది నీటిమట్టం పెరుగుతుండడంతో దుమ్ముగూడెం వద్ద గోదావరి కరకట్టకు ఉన్న స్లూయిస్‌లను పటిష్ట పరిచేందుకు ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో స్లూయిస్‌ల వద్ద వేసిన ఇసుక బస్తాలు, జూలై నెలలో వచ్చిన వరద ప్రవాహానికి జారి పోవడంతో మరలా స్లూయిస్‌ల వద్ద గోదావరి నీరు గ్రామంలోకి ప్రవేశించకుండా ఇసుక బస్తాలతో స్లూయిస్‌లను మూసారు. ఇరిగేషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఈ రాజ్‌సుహాస్ ఆధ్వర్యంలో స్లూయిస్‌ల పటిష్ట పరిచారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎం.డీ.మస్తాన్‌వలీభేగ్, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి -ఏఐకేఎస్

**సారపాక, ప్రభాతవార్త :**
తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం సారపాక కపర్తి భవన్‌లో సీపీఐ, రైతు సంఘం, ఏఐకేఎస్ సమావేశం పాండవుల భిక్షం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ .. తుఫాన్ వలన పంటలు, పశువులు, ఇల్లు జనజీవనం సహా అతలాకుతలమయ్యాయని, సంబంధిత మండల వ్యవసాయాధికారి, మండల అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు నష్టపోయిన పంట పొలాలను పర్యవేక్షిస్తున్నారు. అయినప్పటికి నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు, ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఒకేసారి తీవ్ర నిరాశకు గురయ్యారని, ఇటువంటి సమయంలో అన్ని రాజకీయ పార్టీలు పరస్పర దూషణలు



పక్కన పెట్టి నిరాశతో, దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న రైతులకు అండగా నిలవాలన్నారు. రైతులకు సీపీఐ రైతు సంఘం అండగా ఉంటుందని, అంతేగాక పోడు చేసుకుంటున్న వలస గిరిజనులకు, గిరిజనేత ́రులకు కూడా నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, సీపీఐ మండల నాయకులు దాసరి మల్సూర్, ఏఐటీయూసీ నాయకులు సాజిద్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జహీర్, వహీద్, వెంకటేశ్వర్లు, క్రాంతి, సోడె చంద్రయ్య పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు భవన నిర్మాణ కార్మికుల వినతి

**సారపాక, ప్రభాతవార్త :**
భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళన కార్యక్రమం సందర్భంగా బూర్గంపహాడ్ మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ ముజాహిద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంగ మండల సలహాదారుడు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ ఇన్సూరెన్స్ ప్రైవేటు కంపెనీలకు ఒప్పగించే టెండర్లను ప్రక్రియను రద్దు చేయాలని, సంక్షేమ బోర్డు సలహా మండలిని నియమించాలని, కేంద్ర చట్టంలోనే పెన్షన్ స్కాలర్‌షిప్‌లు, గృహ వసతి అడ్డాలల్లో సౌకర్యాలు కల్పన లాంటివి అమలు చేయాలని, గత ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు



చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పుట్టి సాయికుమార్, బోళ్ళ ధర్మ, పొట్టి రామకృష్ణ, సాంబశివరావు, వ్యకాస మండల కార్యదర్శి భయ్యా రాము, కొమ్రరాజు సత్యనారాయణ, బండ్ల కృష్ణ, ఆడిపు వెంకటేశ్వర్లు, ఎస్కే అన్వర్, గంపల శ్రీను, పాసికంటి నవీన్, సర్పరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రులపై జరిగిన దాడి హేయమైన చర్య

**-వరద బాధితుల సహాయం కోసం వస్తే బురద రాజకీయాలు చేస్తున్న అధికార పార్టీ**
**-అకోజు సునీల్**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
ఖమ్మం మున్నేరు వరదల సందర్భంగా నష్టపోయిన ప్రజలను సర్వం కోల్పోయిన బాదితులను ఆదుకోవడానికి నిత్యావసర వస్తువులు అందించడానికి జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి విచ్చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డిల కాన్వాయిపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్ల దాడి చేయడాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు అకోజు సునీల్‌కుమార్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా పాలన అని చెప్పుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై రాష్ట్రంలో ఎప్పుడు ఏదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయని, వరదలు సర్వం కోల్పోయిన బాధితులను పరామర్శించడానికి వస్తే బీఆర్ఎస్ అగ్ర నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం చూస్తుంటే వరదలను అడ్డం పెట్టుకుని బురద రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆరోపించారు. మాజీ మంత్రులపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంలో ఖండించాలని, దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మండల కేంద్రంలోని పశువైద్యశాలలో మందుల కొరత

**-ఆందోళన చేస్తున్న పశువుల యజమానులు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పశువులకు మందులు లేక పశువులు ఇబ్బంది పడుతున్నాయని పశువుల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా పశువైద్యశాలలో మందులు లేక పశువులకు కావాల్సిన మందులను పశువైద్యాధికారులు ప్రైవేటు మందుల షాపులకు రాస్తున్నారని అవి కొనలేక తాము ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. పశువైద్యశాలకు పశువులను తీసుకెళ్ళాలంటే మోకాళ్ళలోకి బురద ఉంటుందని, మందుల కొరత విసయంలో వెటర్నని వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పశువులకు కావాల్సిన మందులు ఏర్పాటు చేయడంలో ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్ళడంలో విఫలమవుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువులకు కావాల్సిన మందులు ఏర్పాటు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని పాడి రైతులు కోరుతున్నారు.

# టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్‌కంపెనీలకు అప్పగించవద్దు

**- కలెక్టరేట్ ఎదుట ధర్నా**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



కార్మికుల సొమ్ము ఇన్సూరెన్స్ కంపెనీలకు దోసిపెడతారా... భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి మాట్లాడుతూ... కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి సంక్షేమ బోర్డులో నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేందుకు ప్రభుత్వం టెండర్లు పిలిచిందని, ఈ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను అమలు చేయడంలో భాగంగానే వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్‌పరం చేసే కుట్ర జరుగుతుందని సీఐటీయూ విమర్శించింది. కేంద్రంలో బీజేపీ చేస్తున్న నిర్ణయాలను రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేయడం కోసం తహతహలాడుతుందని విమర్శించారు. వెల్ఫేర్ బోర్డు సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుంచి పోరాడితే 2007 సంవత్సరంలో చట్టం చేసి 2009 నుంచి అమలు చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులు పని ప్రదేశంలో ప్రమాదశాతునత చనిపోతే ఆరు లక్షల రూ.30 వేలు సాధారణ మరణానికి 1.30 లక్షలు, పెండ్లి ప్రసూతి కానుకలు రూ.30 వేలు లాంటి పథకాలు కొన్ని అమలైతున్నప్పటికీ గత ప్రభుత్వం హయాంలో నిధులు పెంచే ప్రయత్నం కానీ బోర్డుకు అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయడం కానీ చేయలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనంటూ సంక్షేమ బోర్డు నిధులను టెండర్ల పేరుతో ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్తే చిన్న చిన్న కారణాలు చెప్పి పథకాన్ని నీరుగార్చే పరిస్థితి ఏర్పడుతుందని, అందుకని బోర్డును ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.వీరన్న, సత్య, దొడ్డ రవి, భూక్యా రమేష్, గుర్రం రాములు, బాలకృష్ణ, సిద్దిల రాములు, జాను, సౌమ్య, అరుణ, సంధ్య, సోల్తి రఘు, వెంకటేశ్వర్లు, అంజత్, రాము, వెంకటయ్యలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు రాముకు మాతృవియోగం

**- సంతాపం తెలిపిన కొత్వాల**

పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



పాత పాల్వంచ నివాసం, కాంగ్రెస్ నాయకుడు వజ్జల రాము తల్లి వజ్జా తాయమ్మ అనారోగ్యంతో మంగళవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళుల ర్పించారు. రామును పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి పైడిపల్లి మహేష్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్‌లు పాల్గొన్నారు.

## మాలమహానాడు మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- అధ్యక్షుడిగా బడుగు వీరస్వామి**

జూలూరుపాడు, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:




జూలూరుపాడు మండల గ్రామ శాఖల మాలమహానాడు కమిటీలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు తుంపూరు శివ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా కాశిమళ్ల కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కశిమళ్ల రజినిబాబు, కోశాదికారిగా మంద పుల్లయ్య, జాయింట్ సెక్రటరీగా గతం భాస్కర్, వేమూరి గోపయ్య, రాయపూడి ముత్యం, వేమూరి రాము, కల్లోజు వీరస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతోనే రైతులకు నష్టం వాటిల్లింది

**- నష్టపోయిన ప్రతీ కుటుంబాన్ని, రైతులను ఆదుకుంటాం**

**- ఇసుక మేట వేసిన పంటలు**

**- నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**

**- పాల్వంచలో ఎమ్మెల్యే కూనంనేని విస్తృత పర్యటన**

పాల్వంచ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



కిన్నెరసాని ప్రాజెక్టు అధికారుల ముందస్తు హెచ్చరికలు జారీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే వందలాది ఎకరాల పంటబూములు నీట మునిగాయని, అనేక ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీళ్లు చేరాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం రెండో రోజు పాల్వంచ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ, హమాలీకాలనీ తదితర ప్రాంతాలు, మండల పరిధిలోని బసవతారకం కాలనీ, సోములగూడెం, రంగాపురం, నాగారం కాలనీ, నాగారం గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. స్థానిక అధికార యంత్రాంగం అంతా తక్షణమే నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. ముంపు ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు సందర్శించిన సందర్భంలో దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్దరించాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు సమాచారం అందించినప్పటికీ సందర్శనకు గైర్హాజరైన వివిధ శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు, విద్యుత్ పునరుద్దరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, పంటల నష్టంపై వ్యవసాయ అధికారులు తక్షణమే సర్వే చేపట్టి నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ పర్యటనలో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అడుసుమిల్లి సాయిబాబు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, సుధాకర్, అయితా గంగాధర్, తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ డాకు నాయక్, ఎంపీవో నారాయణ తదితరులు పాల్గొన్నారు




## వినాయక విగ్రహ ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**- కొత్తగూడెం త్రీటౌన్ సీఐ శివప్రసాద్**

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మంటపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సీఐ శివప్రసాద్ సూచించారు. గణేష్ మంటపాల కోసం ముందుగా వారు ఏర్పాటు చేస్తున్న గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం తదితర వివరాలను తెలంగాన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనుమతులు లేకుండా మంటపాలు నిర్వహిసేనత చర్యలు తీసుకుంటామని, డీజేలు, విద్యుత్ పర్మీషన్ తీసుకోకుండా చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవన్నారు. మంటపాల వద్ద గొడవలు జరగకుండా యువత కమిటీ సభ్యులు జాగ్రత్త వహించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.

## హైడ్రాను జిల్లాలకు కూడా విస్తరింపజేస్తామని ప్రకటించిన సీఎంకు కృతజ్ఞతలు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:



హైడ్రాను జిల్లాలకు కూడా విస్తరింపజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డికి ప్రకటించినందుకు సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు తుఫాన్ మూలంగా రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్ర ఆంధ్ర కూడా అతలాకుతలం అవుతుందని, అందులో భాగంగానే ఖమ్మం పర్యటనకు విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి పరిశీలించిన అనంతరం హైడ్రా లాంటి వ్యవస్థ జిల్లాకు కూడా విస్తరింప చేస్తామంటూ నేడు జరిగిన మీడియా సమావేశంలో ప్రకటించడం హర్షణీయమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే జిల్లాల్లో కూడా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన చెరువులు కుంటలు నాళాలతో పాటు స్మశానాలు కాపాడేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వచ్ఛంద సంస్థలు సేవా సంస్థలు, ప్రకీతి ప్రేమికులు, ప్రజల కోసం నిత్యం పోరాటాలు చేసే ప్రజా నాయకులు అందరూ రాజకీయాలకు ఖచ్చితంగా హైడ్రా విస్తరణలో అండదండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.

## అన్ని పీహెచ్‌సీల సీనియర్ అసిస్టెంట్‌లతో డీఎంహెచ్‌వో సమావేశం

కొత్తగూడెం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్‌నాయక్ జిల్లాలోని అన్ని ప్రాతమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చిన సీనియర్ అసిస్టెంట్‌లకు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీహెచ్‌సీ డేటా అప్‌డేట్ చేయాలని, ఆరోగ్య సిబ్బందికి అన్ని రాయితీలు ఇన్‌టైంలో రావాలని, ఎన్‌హెచ్‌ఎం ఫండ్స్ సద్వినియోగం, ఖర్చులు పట్టిక, ఎస్‌వోఈ ద్వారా ఆఫీస్‌కి ఇన్‌టైంలో సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు బాలాజీ నాయక్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్, సుదర్శన్, రతన్‌రాజ్‌లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం : డాక్టర్ దుర్గాభవాని

***పినపాక, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:***



ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని అన్నారు. మండల పరిధిలోని మారేడుగూడెం గ్రామానికి చెందిన చెర్ప భవాని పీహెచ్‌సీలో మంగళవారం ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు, తల్లి బిడ్డ ఆరోగ్యంగా, క్షేమంగా ఉన్నారని వైద్యురాలు తెలిపారు. వైద్యశాలలో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు, మందులతో పాటు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గర్భిణీ మహిళలకు మందులను, ఆరోగ్య సలహాలు ఇస్తూ ప్రసవం వరకు అమ్మ ఒడి వాహనంలో తీసుకెళ్లి అవసరమైన వైద్యం మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఎనిమియా సమస్య రక్తహీనతతో బాధపడే బాధితులకు ఐరన్ మందులను ఉచితంగా అందిసునతన్నట్లు చెప్పారు. మెరుగైన ఆరోగ్యం కోసం గర్భిణీలకు ఆస్పత్రిలో వ్యాయామం చేపిస్తున్నామని, తద్వారా వారు సాధారణ ప్రసవం కావడానికి సులభంగా ఉంటుందని అన్నారు. ప్రసవం తర్వాత పుట్టిన బిడ్డకు మొదటి గంట తల్లిపాలు అమృతంతో సమానంగా భావించి పిల్లలకు పాలు పట్టించాలని, పిల్లలకు రోగనిరోధక శక్తి పెరగడానికి పాలు పనిచేస్తాయని, గర్భిణీలకు వాటి ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అనీల్, ఎంఎల్‌హెచ్ రామరాజు, హెచ్‌ఏ వెంకట్, ఏఎన్ఎం సుశీల, సోమమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

## సహాయం చేయడానికి వస్తే దాడులు చేస్తారా.?

- అండగా ఉండాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది
- మాజీ మంత్రులపై దాడి కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం



**కొత్తగూడెం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన ప్రతీసారి దాడులు చేయించి రేవంత్ ఆ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాడని, సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి మొదలుకొని, నేడు ఖమ్మంలో జరిగిన దాడి వరకు.. ప్రతీ దాడి వెనుక రేవంత్ ప్రభుత్వం వైఫల్యం ఉందని, చిల్లక పనులు మానుకోకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్తారని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ విమర్శించారు. మున్నేరు వరద కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులను పరామర్శించి వారికి బాసటగా నిలిచి వారి కన్నీరు తుడిచేందుకు వచ్చిన మాజీ మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీష్‌రెడ్డి వాహనాలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలో వరద బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, సహాయం అందని ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రజలకు సాయం చేయడం చేతకాక, సాయం చేస్తున్న వాళ్లను చూసిఓర్వలేక ఈ దాడికి తెగబడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటం తప్పా అని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయడం చేత కాదు కానీ సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ఈ దాడికి సీఎం సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఎన్ని దాడులు చేసినా సరే ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరన్నారు. కాంగ్రెస్ చేతకాని పాలనను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

## ప్రజాస్వామ్యంలో దాడులు సరైనవి కావు

***చుంచుపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:***



దాడులు సరైనవి కావని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు మూడ్ జయరాం నాయక్ అన్నారు. నిన్న ఖమ్మంలో జరిగిన దాడులను తాను పూర్తిగా ఖండిస్తునానని, రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలో ఉండాలని, ప్రకృతి వైపరీత్యాలకు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క పౌరుడిపై ఉందని అన్నారు. సహాయం కోసం ఆహాకారాలు పెడుతున్న బాధితులకు అందరం అండగా ఉండాలన్నారు. నిన్న మాజీ మంత్రి హరీష్‌రావుపై మిగతా నాయకులపై జరిగిన దాడి అమానుషమని, ఇలాంటి సంఘటనలు ప్రజా స్వామ్యానికి విఘాతం కలిగించే విధంగా ఉంటుందని అన్నారు.

## పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాల దరఖాస్తులకు ఆహ్వానం

***కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్3 - ప్రభాతవార్త:***

పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాల మంజూరీకి విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలని జిల్లా ఎస్సీ కులాల అభివృద్ధి అధికారిణి అనసూయ ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ కులాల విద్యార్థులు, దివ్యాంగ విద్యార్థులు నూతన ఉపకారవేతనాలకు, రెన్యూవల్స్‌కు తెలంగాణ ఈపాస్.సీజీజీ, గౌ.ఇన్ వెబ్‌సైట్‌లో వారి వివరాలను సమర్పించాలన్నారు. కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు ఉపకార వేతనాలకు నమోదు చేసుకోడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కళాశాలలు విద్యార్థులు ధృవీకరణ పత్రాల హార్డ్ కాపీలను స్పైరల్‌బైడింగ్ రూపంలో కలెక్టరేట్‌లోని ఎస్సీ కులాల అభివృద్ధిశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## సీతారామా కాలువకు గండి... పంట పొలాలపై నుంచి ప్రవహిస్తున్న వరదనీరు

***చంద్రుగొండ, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:***



మండలంలోని మద్దుకూరు సమీపంలో సీతారామా కాలువకు మంగళవారం గండి పడటంతో పంటపొలాలపై వరదనీరు ప్రవహిస్తుంది. వరద తాకిడీకి వరి పొలాలు కోతకు గురైపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు., పత్తి చేల నిండావరదనీరు పట్టేయ్యడంతో పత్తి చేలు దెబ్బ తింటాయని రైతులు చెప్తున్నారు. పంటపొలాలపై నుంచి వస్తున్న వరదనీరు మద్దుకూరు ప్రాజెక్టులోకి వస్తుంది. అధికారులు స్పందించి కాలువ గండి పూడ్చాలని రైతులు కోరుతున్నారు. ఇదే విధంగా వరదతాకిడి ఎక్కువైతే పంటపొలాలకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. తక్షణమే సీతారామా కాలువకు సంబంధించిన అధికారులు గండి పడ్డ కాలువకు మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.






## వినాయక చవితికి పోలీసుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

- పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్



**పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:** పాల్వంచ మండలంలో గణేష్ మంటపాలు ఏర్పాటు చేసుకునే వారు తమ వివరాలతో పోలీసుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని రూరల్ ఎస్సై సురేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అనుమతులు లేకుండా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా మంటపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని, విగ్రహం ఎత్తు, మంటపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీతో తెలంగాణ పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్ ద్వారా మంటపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ నియమ నిబంధనల మేరకు నడుచుకోవాలని, మంటపాల నిర్వాహకలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## రక్షణ సూత్రాలు పాటించండి... హెల్మెట్లు ధరించండి

- అప్రంటీస్ ట్రైనీలకు ఏరియా వర్క్‌షాప్ ఇంజనీర్ల సూచన



**రుద్రంపూర్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**ఏరియా వర్క్‌షాప్ ఇంజనీర్లు సూచించారు. ఏరియాలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధుకృష్ణ అద్యక్షతన వర్క్‌షాప్ డీవైఎస్ఈ ఇంజనీర్లు శంకర్, అనీల్‌కుమార్, ఉపేందర్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరుకాగా అప్రెంటీస్ ట్రైనీలకు వర్క్‌షాప్ లో రక్షణగా పనిచేసేందుకు, వ్యక్తిగత రక్షణ పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రక్షణ, హెల్మెట్‌ల ప్రాముఖ్యతను వివరించారు. మనిషి జీవితం చాలా విలువైందని, చిన్నచిన్న పొరపాట్ల వల్ల జీవితాలు పాడు చేసుకోకుండా రక్షణ పట్ల అనుక్షణం అప్రమత్తత ఉండాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తార్‌పాషా, ఫోర్మెన్‌లు రమేష్, భానుచందర్, ఐమన్స్, యాకూబుద్దీన్‌లు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక

***కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:***

సెప్టెంబర్ 5వ తేదీన జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక చేయడం జరిగిందని డీఈవో వెంకటేశ్వరచారి ఒక ప్రకటనలో తెలిపారు. 2024 సంవత్సరానికి గాను సంబంధించి 23 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశ్యామని తెలిపారు. గత రెండు సంవత్సరాలు నుంచి వివిధ కారణాల వల్ల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకోలేక పోయామని, గత రెండు సంవత్సరాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై పురస్కారాలు అందుకోకుండా ఉన్న ఉపాధ్యాయులను కూడా ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో గౌరవ కలెక్టర్ ఆధ్వర్యంలో సత్కరించనున్నామని డీఈవో తెలిపారు. 2023వ సంవత్సరానికి సంబంధించి 34 మందిని అదే విధంగా 2022లో 43 మందిని మొత్తం మూడు సంవత్సరాలకు కలిపి వంద మందిని ఎంపిక చేయడం జరిగిందని, వారిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సత్కరించనున్నామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని అందరూ ప్రజా ప్రతినిధులు మంత్రులు, ఎమ్మెల్యేలు సమక్షంలో కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని డీఈవో తెలిపారు.

## రైతుల పంట నష్టపరిహారం 50వేల రూపాయలు ఇవ్వాలి

**- తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగానే ఆదుకోవాలి**

**- సిపియం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు**

*మధిర సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*

తీవ్ర తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని పంట నష్ట పరిహారంగా ఎకరాకు 50వేల రూపాయలను అందించాలని సిపియం పార్టీ అనుబంధ రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. మంగళవారం సిపియం పార్టీ



జిల్లా కమిటి సభ్యుడు శీలం నరసింహారువు ఆధ్వర్యంలో తుఫాన్ ప్రభావానికి నష్టపోయిన పంటలను పరిశీలించారు. రాయపట్నం, ఇల్లూరు. మడుపల్లి పరిసర ప్రాంతాలలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శీలం నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ అతి భారీ వర్షాల వల్ల మధిర పరిసర ప్రాంతాలలో అధిక వర్షపాతం నమోదయిందన్నారు. ఈ పరిసర ప్రాంతం మొత్తం నివాసయోగ్యానికి ఇబ్బంది కలగటమే కాకుండా పంటలకు అపార నష్టం వాటిల్లిందని, ఆహార పంటలకు 25వేలు, వాణిజ్య పంటలకు 50వేల రూపాయలు ఎకరానికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర రైతు సంఘం అధ్యక్షులు పాపినేని రామనర్సయ్య మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు వెంటనే పంటలను పరిశీలన చేసి పంటనష్టం అంచనా వేసి రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు తక్షణమే ఉన్న పంటలను కాపాడుకోవడం కోసం రైతులకి సూచనలు సలహాలు సూచించి మందులు, ఎరువులు రైతులకి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ కార్యదర్శి మండల ఫణీంద్రకుమారి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, కార్మిక నాయకులు పడికంటి మురళి వెల్సన్ రైతులు తాళ్ల వెంకటేశ్వర్లు, రాములు, అరుణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*మధిర సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు



భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సియంఆర్‌యఫ్ చెక్కులను మంగళవారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్ పార్టీ కార్యాలయంలో మధిర, చిలుకూరు, వంగవీడు గ్రామాలకు చెందిన లబ్ధిదారలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ ఐఎన్‌టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ, వంగవీడు గ్రామ కాంగ్రెస్ నాయకులు అయిలూరి సత్యనారాయణరెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు మాగం ప్రసాద్, రామారావు, మోదుగు బాబు, మైలవరపు చక్రి, అక్కినపల్లి నాగేశ్వరరావు, గుండెమెడ బాలాజీ, గడ్డం ప్రశాంత్, జింకల కోటేశ్వరరావు, రావిరాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## తుఫాన్ నష్ట అంచనాలో అధికార యంత్రాంగం

**- చెరువులకు రహదారులకు మరమ్మత్తులు**

**- పంటల నష్టంపై ఇంకా ఆందోళనలోనే రైతాంగం**

*మధిర సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*

గడిచిన మూడు రోజులుగా తీవ్ర తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు అతలాకుతలమైన మధిర ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నది. వరద ఉధృతితో అతలాకుతలమైన ప్రాంతాల ప్రజలు ఇప్పుడిప్పుడే తిరిగి ఇళ్లలోకి చేరుకుంటున్నారు. వర్ష ప్రభావంతో నీట మునిగిన పంటలను కాపాడుకునే దిశగా రైతాంగం ఓ వైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంటల పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మధిర మండలంతో పాటు నియోజకవర్గ పరిధిలోని వాగులు వంకలు, చెరువులు, వైరాకట్టలేరు, మున్నేరు పరిసర పరివాహక ప్రాంతాలలో సాగుచేసిన పంటలకు తీవ్ర నష్టం ఏర్పడగా, పంట నష్ట పరిహారానికి సంబంధించి అంచనాలను వేసే దిశగా వ్యవసాయశాఖ క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేస్తుంది. వరద ముంపుకు గురైన పంటలు పనికి



వచ్చే పరిస్థితులు లేకపోవడంతో రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనే దిశలో ఉంది. ఇదిలా ఉండగా వరద ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని అందించేందుకుగాను నష్టాన్ని అంచనా వేసేందుకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుంది. ఇదే క్రమంలో నియోజకవర్గ పరిధిలో కొట్టుకుపోయిన రహదారులు చెరువు కట్టల మరమ్మత్తులు అలుగుల మరమ్మత్తులు వంటి పనులను తాత్కాలిక ప్రాతిపదికన ఇప్పటికే అధికారులు చర్యలు చేపట్టగా ఇవి పూర్తిస్థాయిలో పటిష్టంగా లేకపోవడంతో ప్రాంత ప్రజలు రైతాంగం చేపడుతున్న పనులపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయడం కనిపిస్తుంది. నియోజకవర్గ పరిధిలో ప్రధాన చెరువులు , వైరా ఏరు, మున్నేరు కట్టలేరు పరివాహక ప్రాంతాలలో జరిగిన వరద ప్రభావిత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వీయ పరిశీలన నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సియం మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఆదేశాల మేరకు నష్టం అంచనాను వేసే చర్యల్లో అధికారులు పూర్తిస్థాయిలో నిమగ్నమైనారు. ఇదిలా ఉండగా మధిర పట్టణంలో వర్షపాతం పరిస్థితులతో నెలకొన్న పరిస్థితులపై ఇప్పటికే మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఆ శాఖ రీజినల్ డైరెక్టర్ మధిరలో పర్యటించి నష్ట నివారణకు అవసరమైన చర్యలను నివేదిక రూపంలో అందచేసినట్టు సమాచారం. ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతోపాటు కాలువులు నాళాలు కుచించకపోయి అక్రమ నిర్మాణాలు చేపట్టిన పరిస్థితులపై పట్టణంలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థలోపభూయిష్టతపై నివేదిక ఇచ్చినట్లు తెలిసింది.

## సిఎం సహాయ నిధికి రూ.10వేల విరాళం

*బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*


జిల్లాలో తుఫాన్ కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గోవిందాపురం గ్రామానికి చెందిన బాగం నాగేశ్వరరావు రూ.10వేల విరాళం అందించారు. తన తండ్రి బాగం నాయుడు, చెల్లెలు బాలినేని విమల జ్ఞాపకార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి పదివేలను అందజేశారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల సమక్షంలో అందజేశారు.



## మృత్యుంజయ స్వామి హుండీ లెక్కింపు

*మధిర సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*

మధిరలో వేంచేసి ఉన్న శ్రీ మహామృత్యుంజయ స్వామి ఆలయ హుండీ లెక్కింపును మంగళవారం నిర్వహించారు. దేవస్థానం ముఖమండపంలో స్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకలను హుండీలో వేయగా వాటిని ఈ రోజు లెక్కించడం జరిగింది. సుమారు ఐదు నెలల నుండి వచ్చిన కానుకలను లెక్కించగా1,11,905 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాదికారి జగన్మోహనరావు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో మధిర శ్రీసాయిరాం సేవా సమితి వారు, దేవస్థానం పర్యవేక్షకులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.




## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**

*బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రాపల్లి,బ్రాహ్మణపల్లి, కలకోట, మోటమర్రి, రాయన్నపేట, గ్రామాల్లో దెబ్బ తిన్న పత్తి, మిరప, పెసర, వరి పైర్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వైరా నది పరివాహక ప్రాంతంలో



సాగు చేస్తున్న పంటలు వర్షాలకు దెబ్బ తిన్నాయన్నారు. వరద నీటితో పాటు బురద పెద్ద ఎత్తున చేరి మేటవేసి నష్టం మిగిల్చిందన్నారు. మిరప సాగడు ఇప్పటికే రూ.లక్షకు పైగా ఎకరానికి పెట్టుబడులు పెట్టారన్నారు. పత్తి పూత, కాయ దశలోనే ఉందని, పూత, కాయ రాలాయన్నారు. వరి, పెసర బురదతో మేట వేసి పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న పంటలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏనుగు రవికుమార్, ఏనుగురామకృష్ణ, కొండపనేని రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ముష్టికుంట్లలో రేషన్ కార్డు లేని రైతు కుటుంబాల సర్వే

*బోనకల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయాధికారి కొందురి విజయ భాస్కర్ రెడ్డిచే నిర్వహించారు. ముష్టికుంటలో మంగళవారం నిర్వహించిన సర్వేలో మొత్తం 146 మంది రైతు కుటుంబ సభ్యులకు గాను 76 రైతు కుటుంబ సభ్యులకు నిర్ధారణ చేయడం జరిగింది. అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన 58 మంది రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్ ప్రకారమే రేషన్‌కార్డు లేని రైతులు ఆయా గ్రామాల్లో ధ్రువీకరణ పత్రంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్‌నసలు, లోన్ అకౌంట్ జిరాక్స్‌లు, పట్టాదారు పాస్‌బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారిని, వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. బుధవారం రోజున పెద్దబీరవల్లి పంచాయతీ కార్యాలయంలో రావినూతల గ్రామ రైతు వేదిక కార్యాలయంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ జరుగుతుందని, అర్హత ఉన్న రైతులు సంబంధిత పత్రాలతో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మరీదు త్రివేణి, బద్దల కార్తీక్, నాగినేని నాగసాయి, రైతులు పాల్గొన్నారు.

## నాగులవంచ టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు..

*చింతకాని, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*

గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు బోనకల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి లో నాగలవంచ దగ్గర పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి ఒకవైపు బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండటంతో పక్కన వేసిన లుఫ్ రహదారి మొత్తం వరద బీభత్సానికి కొట్టుకుపోయి పూర్తిగా ధ్వంసమై గుంతలు ఏర్పడ్డాయి దీంతో ప్రయాణికులు రాకపోకలు నిలిచిపోవడంతో నాగులవంచ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతుల పనులు మంగళవారం చేపట్టినారు కనీసం ద్విచక్ర వాహనం వెళ్లెందుకు వీలు లేకపవడంతో రోడ్డుపై మట్టి, రాళ్లతో గుంతలను పూడ్చి వహనదారులు వెళ్లేందుకు రహదారుల ను చదును చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సిలువేరి సైదులు, అంబటి వెంకటి, అంబటి సైదేశ్వర రావు, వంకాయలపాటి సత్యనారాయణ, కొల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

# చేను చెరువై... గుండె బరువై

-నీట మునిగిని పంట పొలాలు
-నీటి ప్రవాహంలో కొట్టుకు పోయిన వరి చేలు
-పంట పొలాలలో ఇసుక మేటలు, రాళ్ళ కుప్పలు
-వరద తాకిడికి విరిగి ఒరిగిన చెరకు చేలు
-కన్నీరు మున్నీరవుతున్న అన్నదాతలు
-వరద తాకిడితో ధ్వంసమైన రహదారులు



బుద్దారం గ్రామాలలో వరి పొలాలు నీటి ప్రవాహ వేగంకు వరినారు మెక్కులు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:
ఆగకుండా ఎడతెరిపి లేకుండా జోరుగా కురిసిన వర్షాలు, వరదలతో నేలకొండపల్లి మండలంలోని వివిద గ్రామాలలో పంట చేలు చెరువులను తలపిస్తుండటంతో రైతుల గుండెలు బరువెక్కిపోయి కంటనీరు పెడుతున్నారు. చినుకు ఆగలేదు, వాన తగ్గలేదు, వరదకు ఆటంకమే లేదన్నట్లుగా గత మూడు రోజులుగా దంచి కొడుతున్న వానలతో గ్రామాలలోని ప్రజలు ఆగమైనారు. రోజువారీ పనులకు ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

చెరువులు, కుంటలు నిండు కుండల్లా మారాయి. ప్రమాదం అంచుకు చేరడంతో కట్టలు ఎప్పుడు తెగుతాయో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు ఆంధోళన చెందుతున్నారు. పాలేరు ఏటి ఒడ్డు గ్రామాల పైన వరద తాకిడి ఎక్కువ కావడంతో తీవ్రనష్టం వాటిల్లింది. ప్రజలు నిరాశ్రయులైనారు. సుర్దేపల్లి, రామచంద్ర పురం, పైనంపల్లి, చెన్నారం, చెరువుమాదారం, కొట్టుకుపోయాయి. కొన్ని గ్రామాలలో చెరకు, వరి పంటలు నీట మునిగాయి, చెరుకు గడలు నేలకు వరిగిపోయాయి. మరికొన్ని గ్రామాలలో పంట

పొలాలలో ఇసుక మేటలు వేయగా, ఇంకొన్ని పంట పొలాలలో రాళ్ళ కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్న రైతులు కంటనీరు పెడుతున్నారు. పలు చోట్ల రహదారులు కోతకు గురై ధ్వ ంసమై కొట్టుకు పోయాయి. కొత్తకొత్తూరు-నాచేపల్లి గ్రామాల మధ్యన రహదారి కోతకు గురై ంది. బుద్దారం-రాయగూడెం గ్రామాలో మధ్యన రహదారి పాడైపోయింది. నేలకొండపల్లి- ముజు గూడెం గ్రామాల మధ్యన గల గంగమ్మగుడి సమీపంలో రహదారి కోతకు గురై పెచ్చులు ఊడి గుంతల మయంగా మారి వా హనదా రులకు తీవ్ర ఇబ్బందికరం మారింది. కొన్ని గ్రామాలలో విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. వర్షం, వరద తాకిడితో గ్రామాలలో ఏమేరకు నష్టం జరిగందో అంచనా వేసే పనులలో సంభందిత అధికారులు నిమగ్నమైనారు. మంగళవారం ఉదయం కొంత



తెరిపిచ్చినట్లు కన్పించినా ఆకాశం మేఘావృతమై కొద్దికొద్దిగా చిరుజల్లులు పడుతూనే ఉన్నాయి. రైతులు తమ పంట పొలాలను బాగు చేసుకునే పనుల్లో బిజీ అయ్యారు. ప్రభుత్వ సాయం పై ఆశలు పెట్టుకున్నారు. గతేడాది వరదలతో పంటలు నష్టపోయిన వాటికి ఇప్పటికి పరిహారం అందలేదు. ప్రస్తుత వరదలతో జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించాలని బాధితులు వేడుకుంటున్నారు.

# మా గోడు వినండి మహాప్రభో..

-కిన్నెరసాని వాగు ఉధృతికి మోటార్లు కొట్టుకుపోయాయి
-పచ్చని పొలాలు వాగుపాలు
-ప్రాజెక్టు ఏఈ అధికారి నిర్లక్ష్యంతో చేతికి అందే మోటార్లు గల్లంతు
-లక్షల్లో నష్టం, మిగిలిన కన్నీళ్లు అంటూ రైతుల మొర

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
కిన్నెరసాని ప్రాజెక్టు లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి వాగు సమీప పంట పొలాలు వాగు ఉధృతికి కోతకు గురై రైతులు తీవ్ర నష్టాన్ని తెచ్చి పెడుతున్న తీరు బుడ్డగూడెం, సోంపల్లి, బూర్గంపహాడ్ గ్రామాల రైతుల గోడు వినండి మహాప్రభో అంటూ వేడుకుంటున్నారు. ప్రతి సంవత్సరం వర్షాలు రావడంతో కిన్నెరసాని ప్రాజెక్టు లాకులు ఎత్తి దిగువ ప్రాంతానికి నీటిని విదలడం సర్వ సాధారణమే. కానీ వరద ఉధృతి మరింత పెరగడంతో ప్రాజెక్టుకు ఎత్తే లాకులు



ఎక్కువగా ఉండడంతో వాగుకు రెండు వైపులా ఉన్న పచ్చని పంట పొలాలు కోతకు గురై వాగుపాలు అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి పడిన భారీ వర్షానికి ప్రాజెక్టు లాకులు మొదటిసారిగా రెండు లాకులు మాత్రమే ఎత్తుతామని, ప్రాజెక్టు ఏఈ మూడు, నాలుగు గంటల సమయంలో సమాచారం అందించి అనంతరం వరద ఉధృతి పెరుగుతుందని మొత్తం ఆరు లాకులెత్తేతామని సమాచారం ఇచ్చిన వెంటనే ఎటువంటి సమాచారం లేకుండా 12 లాకులు ఎత్తి దిగువ ప్రాంతానికి వదలడంతో ఒక్కసారిగా వాగు ఒక్కన ఉన్న పంట పొలాల్లోని రైతుల బోరు మోటార్లు కొట్టుకుపోయాయంటూ లభోధిభోమని విలపిస్తున్నారు. వరద ఉధృతి అంతకంతకు పెరుగుతున్న సమయంలో ప్రాజెక్టు ఏఈ ఇచ్చే సమాచారంతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తం అవుతారు కానీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రాజెక్టు ఏఈ వలన సోంపల్లి గ్రామానికి చెందిన సుమారు 15 నుంచి 20 మోటార్లు వరకు వాగులో మోటార్లు గల్లంతైన రైతులకు లక్షల్లో ఆస్తి నష్టం జరిగిందని, వెంటనే ఇందుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఒక్కొక్క రైతుకు సుమారు ఎకరం నుంచి రెండు ఎకరాల పంట పొలాలాలు కోతకు గురై వాగులో కలిసి పోయాయని అలాంటి రైతులు ఒక్కొక్కరి చొప్పును సుమారు రూ.20 నుంచి రూ.30లక్షల వరకు ఆస్తి నష్టపోయారని వెంటనే గుర్తించి సర్వే చేయించి నష్టపోయిన ప్రతి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకుని అండగా నిలబడాలని మొర పెట్టుకుంటున్నారు.




## ఫర్నిచర్ వితరణ చేసిన నవలిమిటెడ్

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్3 - ప్రభాతవార్త:
ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రానికి ఆధునాతన ఫర్నిచర్‌ను నవలిమిటెడ్ పాల్వంచ అందజేసింది. పాతకొత్తగూడెంలోని ఆనందఖని ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీచర్ ట్రైనింగ్ సెంటర్‌కు నవలిమిటెడ్ పాల్వంచ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సీఎస్ఆర్)లో భాగంగా ఆధునాతన ఫర్నిచర్‌ను అందజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, నవలిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ (తెలంగాణ ఆపరేషన్స్) లింగం వెంకట శరత్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి నవలిమిటెడ్ అందిస్తున్న సేవలను అభినందించారు. మారుమూల ప్రాంతాల్లోని మహిళలు, నిరుద్యోగులకు ఆధునికరంగాల్లో శిక్షణ కార్యక్రమాలను అందించాలని సూచించారు. నవలిమిటెడ్ వైస్‌ప్రెసిడెంట్ లింగం వెంకట శరత్‌బాబు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అనుభవ పూర్వకంగా సైన్సు ప్రయోగాలకు తెలుసుకోడానికి ప్రఖ్యాత సంస్థలతో కలిసి విజ్ఞాన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పాఠశాలల్లో దంతవైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. పాల్వంచ మండల పరిధిలోని 12పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు వంద టేబుల్స్‌ను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ ఎమ్.రత్నకిషోర్, చీఫ్ లైజన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, విద్యాశాఖ జిల్లా సమన్వయకర్త నాగరాజశేఖర్, ఏసీజీఈ ఎస్.మాధవరావు, సైన్సు అధికారి చలపతిరావు, సంచార ప్రయోగశాల ఆధ్యాపకులు ఎస్.శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, వెంకన్న, శ్రీకాంత్, రాజేశ్, ఒకేషనల్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఇంచార్జి సీహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలి

-భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్

భద్రాచలం, ప్రభాతవార్త :





భద్రాచలం గోదావరి వరదల కారణంగా ముంపునకు గురయ్యే కాలనీల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ తెలిపారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కొత్తకాలనీలో ఆయన పర్యటించి వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, కాలనీలోకి వరద నీరు చేరిన వెంటనే సంబందిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. గోదావరి వరద నీరు వేగంగా పెరుగుతుందని, కావున ఎవ్వరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100కు గాని లేదా 8712682106 నెంబర్‌కు కాల్ చేయాలని, కాలనీ వాసులకు ఏఎస్పీ సూచించారు. అనంతరం కరకట్ట వద్ద ఉన్న విస్తా కాంప్లెక్స్‌తో పాటు గోదావరి స్నాన ఘట్టాలను ఆయన పరిశీలించి గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గోదావరి నదిలో స్నానం చేసేందుకు అనుమతించవద్దని అదికారులకు తెలిపారు. అదేవిదంగా గోదావరి వరద ఉధృతిని తిలకించేందుకు ఎవరిని అనుమతించవద్దని టౌన్ పోలీసులను ఆయన ఆదేశించారు.

# ఖమ్మంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య బాహా బాహీ

**బీఆర్ఎస్ నేత హరీష్‌రావు, అజయ్‌కుమార్ కార్లు ధ్వంసం, రాళ్లదాడి**

**బీఆర్ఎస్ కార్యకర్తలకు గాయాలు**






ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఖమ్మంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు బాహాబాహీగా తలపడ్డారు. ఒకరిపై ఒకరు రాళ్లదాడి చేసుకోవడంతో మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత హరీష్‌రావు, మాజీ మంత్రి అజయ్‌కుమార్ కార్ల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఖమ్మంలో మాజీ మంత్రి హరీష్‌రావు బృందం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పరామర్శిస్తున్న సందర్భంలో మంచికంటి నగర్, బొక్కలగడ్డ తదితర ప్రాంతాలకు చేరుకున్న రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు మంగళవారం ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో హైద్రాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నేత కాలు విరిగి పోగా, స్థానిక ఓ వృద్ధుడికి తల పగిలిపోయింది. అలాగే మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు ప్రయాణిస్తున్న కార్లు ధ్వంసం అయ్యాయి. ఈ దాడి తమ పర్యటనను అడ్డుకోవాలనే కుట్రలో భాగంగానే జిల్లాకు చెందిన కాంగ్రెస్ మంత్రులు తమపై దాడి చేయించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తుండగా ఈ దాడితో మాకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నేతలు తిప్పికొట్టారు. మంచికంటి నగర్, బొక్కలగడ్డ ప్రాంతంలో మధ్యాహ్నం మాజీ మంత్రి హరీష్‌రావు, బీఆర్ఎస్ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, జగదీశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు కౌసిక్‌రెడ్డి ప్రయాణిస్తున్న కార్లపై దాడి జరిగింది. ఈ దాడి రాళ్లతో పాటు కర్రలతో సైతం దాడులకు దిగారు. తాము వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందిస్తుండగా కాంగ్రెస్ శ్రేణులు మూకుమ్మడిగా వచ్చి దాడి చేశారని ఈ దాడిలో తమ కార్లు ధ్వంసం అయ్యాయని దీనికి కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత వహించాలని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. పరామర్శల పేరుతో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీపై ఆవాకులు చవాకులు పెలుస్తూ తమ కార్యకర్తలపై బీఆర్ఎస్ గుండాలు ఈ దాడులకు దిగారన్నారు. ఈ దాడితో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపి సునీల్‌దత్‌ను కలిసి బీఆర్ఎస్ బృందం మాజీ మంత్రి అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్యుచ, మదన్‌లాల్‌లు, లింగాల కమల్‌రాజులు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఖమ్మంలోని మమత జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన సంతోష్‌రెడ్డిని బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బాహాబాహీలు తలపడటంతో ఖమ్మంలో తీవ్ర ఉద్రిత్త పరిస్థితులు నెలకొన్నాయి.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## జలదిగ్గంధనంలోని పంటపొలాల పరిశీలన

రఘునాథపాలెం సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :



మున్నేరు వరద ముంపుకు గురై జలదిగ్భంధనంలోని పంటపొలాలను వ్యవసాయ అధికారుల బృందం మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలనచేశారు. రఘునాథ పాలెం మండలం కామంచికల్లు ,పాపటపల్లి, దారేడు గ్రామాలకు చేరుకున్న అధికారులు దెబ్బతిన్న పత్తి, మిరప, వరి పంటలను సమీక్షించారు. వరద నీటిలో మునిగిపోయిన పత్తి పొలాల్ని సైతం పరిశీలించిన అనంతరం పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు లబోదిబో మంటూ తమకు నష్ట పరిహారం చెల్లించాలని వేడుకున్నారు. పల్లెలబాట పట్టిన అధికారుల బృందం ఎదుట రైతన్న ఆశలు ఆవిరి కావడంతో అనేకమంది తమగోడును వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ ఎడిఎ కొంగర వెంకటేశ్వరరావు, డివిజన్ ఉధ్యానవన అధికారి నగేష్ మండల ఎవో కర్నాటి ఉమామహేశ్వరరెడి, ఎఇవో శివకృష్ణ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## వరద కుటుంబాలను పరామర్శించిన మేయర్

కార్పొరేషన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

నగరంలోని 48,49 డివిజన్‌లో మంగళవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ పర్యటించి వరద బాధితుల కుటుంబాలకు పరామర్శించి ధైర్యాన్ని నింపారు. ప్రభుత్వం ఆదుకుంటుందని, సహాయక చర్యలు ముమ్మరం చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం బాధితులకు నిత్యావసర సరుకులు అందించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేశారు. రోడ్లపై పేరుకుపోయిన బురదను వాటర్ ట్యాంకర్ల ద్వారా ఫైర్ ఇంజన్ల ద్వారా తొలగించారు. వారితో పాటు 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, 48వ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్**

**జిల్లా కలెక్టర్‌తో కలిసి వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించిన కమిషనర్**

**ఇంటింటికి మొబైల్ బృందాలు**



ఖమ్మం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. మంగళవారం కమీషనర్ జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, ఖమ్మంనగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి నగరంలోని మంచికంటినగర్ వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించారు. నష్టాన్ని చూసిన కమీషనర్ వారికి ఏమేంకావాలో అడిగి తెలుసుకున్నారు. మొబైల్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఇంటింటికి మొబైల్ బృందాలు తిరిగి, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాయని ఆయన అన్నారు. కమీషనర్ ఈ సందర్భంగా మొబైల్ బృందాల పనితీరును పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. వరదల కారణంగా వ్యాదుల బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యాదికారులు నిరంతరం అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాదికారులను కమీషనర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ పర్యటన సందర్భంగా నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డా.సైదులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.కిరణ్‌కుమార్, ఆర్ఎంఓ డా.రాంబాబు, అధికారులు, వైద్యాదికారులు పాల్గొన్నారు.

## రహదారులపై వ్యర్థాలు తొలగిస్తున్న రెస్క్యూ బృందాలు

క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :



జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు మంగళవారం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వరదముంపు ప్రాంతాల్లో టిఎస్‌యఫ్‌టి రెస్క్యూ బృందాలు సందర్శించారు. గత రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా కురిసిన వర్షాలు మున్నేరు వరద ముంపుకు గురైన ప్రాంతాల్లోని రోడ్లపై పేరుకుపోయి ఉన్న బురద మట్టిని, వ్యర్థాలను వాటర్‌ట్యాంకర్‌తో తొలగించి వీధులన్నీ శుభ్రంచేశారు. ఈ సందర్భంగా బాధితులకు అండగా ఉండి వరదల్లో కొట్టుకుపోయిన ఇళ్లలోని అన్ని రకాల వస్తువులను తిరిగి చేర్చారు. నగరంలోపి వివిధ డివిజన్లో కమీషనర్ పర్యటించి సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. వరద బాధితులకు బాసటగా నిలవాలని మేము సైతం అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## వరద బాధితులకు సహాయార్ధం 100 క్వింటాళ్ల బియ్యం

**జిల్లా రైస్ మిల్లర్ల ఆసోసియేషన్ చేయూత**

ఖమ్మం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:



జిల్లాలో భారీ వర్షాలు, వరదలతో నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి, కలెక్టర్‌ల సూచన మేరకు జిల్లా రైస్ మిల్లర్ల ఆసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మ రాజేశ్వరరావు జవ్వాజి నగేష్‌లు రూ.లక్షల విలువ చేసే 100 క్వింటాళ్ల సాంబమసూరి బియ్యాన్ని 1500 సంచులతో వరద బాధితుల కుటుంబాల పంపిణీ చేయుటకు కలెక్టరేట్‌లో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ ఆసోసియేషన్ ట్రెజరర్ చలువాది నగేష్, బొమ్మ మధు, అర్జున్‌రావు, అచ్చుత్‌రావు, గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి మరమ్మతులు పరిశీలించిన ఎంపీ రఘురాంరెడ్డి

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:



ఇటీవల వరదలతో దెబ్బతిన్న నగరంలోని బైపాస్‌రోడ్డు బ్రిడ్జి మరమ్మత్తు పనులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సోమవారం పరిశీలించారు. ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేట, జలగంనగర్, పెద్దతండ, రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, తీర్దాల తదితర వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు బాసటగా నిలిచి వస్తుండగా బ్రిడ్జిపై ఆగారు. ఇక్కడ మరమ్మత్తులు జరుగుతుండడాన్ని చూసి తన వాహనం ఆపి అక్కడికి వెళ్లి పరిశీలించారు. నాణ్యతగా పనులు జరగాలని వాహనాల రాకపోకలకు అంతరాయం జరగకుండా చూడాలని సూచించారు. సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, చావా శివ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## సాధారణ జనజీవనానికి శరవేగంగా చేయూత

**- శిక్షణలో ఉన్న 525 మంది కానిస్టేబుళ్లు అండగా నిలిచారు**

**- జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాలు**

క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :

వరదముంపు ప్రాంతాల ప్రజలకు అండగా నిలిచి సహాయసహకారం అందించాలనే లక్ష్యంతో శిక్షణలో 525 మంది కానిస్టేబుళ్లను నియమిస్తూ మంగళవారం జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశించారు. బాధితుల సాధారణ జనజీవనానికి శరవేగంగా చేయూత అందిస్తూ పరిసరాల్లోని వారందరినీ అక్కున చేర్చుకొని బాసటగా నిలవాలని సూచించారు. ఖమ్మం నగర పరిధిలోని ధంసలాపురం, బొక్కలగడ్డ, రాజీవ్‌గృహ కల్ప, కరుణగిరి ప్రాంతాల్లో బాధితులు పూర్తిగా కోలుకొనే వరకు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ప్రతిఒక్కరూ సాధారణ జీవితం గడిపేవిధంగా చూస్తామని అన్నారు.

# వరదబాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- వరద సహాయక చర్యల్లో విఫలమైన ప్రభుత్వం**

**- పినపాక మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3 :** వరదల భారి నుంచి ప్రజలను కాపాడటంలో, వరదప్రభావిత గ్రామాల ప్రజలకు భరోసా కల్పించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పినపాక మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని పూలమార్కెట్ సెంటర్లో వరదబాధితులను రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధానరహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. దీంతో ప్రధానరహదారికి ఇరువైపులా పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. మణుగూరు పోలీస్‌లు ఆందోళన నిర్వహిస్తున్న పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుతో పాటు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులను అరెస్ట్‌చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు కేవలం రూ.5లక్షలు నష్టపరిహారం ప్రకటించి చేతులు దులుపుకున్నారని, రూ.25లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వరదసహాయక చర్యల్లో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. మణుగూరు మున్సిపాలిటీలో కనీసం రోడ్లు శుభ్రం చేయలేదని, బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లలేదని అన్నారు. అంతర్గతరోడ్లు చెత్తాచెదారంతో నిండి దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మంచినీటి బావులు మురుగునీటితో నిండిపోయాయన్నారు. జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చేందుకు ఫోన్‌చేస్తే స్పందించకపోవడం బాధాకరమని, మున్సిపల్ అధికారులకు ఫోన్‌చేస్తే స్విచ్‌ఆఫ్ వస్తుందని ప్రజలకు ఎవరుదిక్కు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నేతలపై దాడి పిరికిపందల చర్య..** ఖమ్మంలో వరద బాధితులకు ధైర్యం చెప్పేందుకు వచ్చిన బీఆర్ఎస్ అగ్రనాయకులు



హరీష్‌రావు, మాజీ మంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, పువ్వాడ అజేయ్‌కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావులపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడి పిరికిపందల చర్య అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వరదబాధితులకు రాష్ట్రప్రభుత్వం సహాయం చేయలేకపోయిందని, ప్రజలకు ధైర్యం చెప్పేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం సిగ్గుమాలిన పని అని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రుల చేతగాని తనం వల్లనే దాడి జరిగిందని అన్నారు. వరదబాధితులను పరామర్శించి మనోధైర్యం కల్పించేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులపై జరిగిన దాడికి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సిగ్గుపడాలన్నారు. ప్రజల్లోకి బీఆర్ఎస్ నాయకులు వస్తే కాంగ్రెస్ భయపడుతుందని, అభద్రతతోనే కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్‌కు ప్రజలే ప్రజాక్షేత్రంలో బుద్దిచెబుతారన్నారు. ఇటువంటి మూర్ఖులు ప్రజాపాలన అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఇటువంటి చర్యలను మేధావులు, విద్యార్థులు, ప్రజలు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు.

# అండగా ఉంటాం... అధైర్యపడవద్దు

**- మణుగూరులో వరదప్రభావిత గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3 :** భారీవర్షాలు, వరదల వల్ల ప్రజలు సర్వంకోల్పోయి తీవ్రంగా నష్టపోయారని వరదబాధితులకు రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందని ఎవ్వరూ అధైర్యపడవద్దని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలంలోని వరదప్రభావిత గ్రామాల్లో పర్యటించి వరదబాధితులను పరామర్శించారు. మణుగూరు మున్సిపాలిటీలోని పలువార్డుల్లో అంతర్గతరోడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో మున్సిపల్ కమిషనర్‌పై మండిపడ్డారు. ప్రతీ వీధిలో రోడ్లను, డ్రైన్లను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నడూలేని విధంగా మణుగూరు మండలంలో అత్యంత భారీవర్షంతోవాగులు, వంకలు పొంగిపొర్లి ఇండ్లలోకి, రహదారులపైకి భారీగా వరదనీరు వచ్చిందన్నారు. వరదలవలన



నష్టపోయిన ప్రజలను రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, తహశీల్దార్ రాఘవరెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరదముంపు ప్రాంతాల్లో పర్యటించిన డైరెక్టర్‌ఆఫ్‌హెల్త్ రవీందర్‌నాయక్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3 :** మణుగూరు మండలంలోని వరదముంపు గ్రామాల్లో డైరెక్టర్‌ఆఫ్‌హెల్త్ డాక్టర్ రవీందర్‌నాయక్ మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సుందరయ్యనగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్త్‌క్యాంపును, ఫీల్డ్ యాక్టివిటీస్‌ను పరిశీలించారు. ప్రతిరోజు ర్యాపిడ్ ఫీవర్‌సర్వే జరగాలని, శానిటేషన్, బ్లీచింగ్‌ను ప్రతిరోజు నిర్వహించాలని అన్నారు. అనంతరం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. ప్రజలందరూ సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్, డీఐవో డాక్టర్ బాలాజీనాయక్, మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, మణుగూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిషాంత్‌రావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నన్ను కొన్నిశక్తులు మనుషుల రూపంలో పీడిస్తున్నాయి

**- మణుగూరు వైద్యులు డాక్టర్ శశిధర్ ఆవేదన**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3 :** తనను కొన్నిశక్తులు మనుషుల రూపంలో పీడిస్తున్నాయని, డబ్బుకోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని వారి పేర్లు అడ్రస్, ఫోన్ నెంబర్లు రాసి లాకర్లో పెట్టానని నాకు, నాకుటుంబానికి ఏంజరిగినా వారిదే బాధ్యత అని మణుగూరుకు చెందిన ప్రైవేటు వైద్యులు డాక్టర్ శశిధర్ మంగళవారం సోషల్‌మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జరిగితే రాభోయే రోజుల్లో వైద్యులెవరైనా మణుగూరు ప్రాంతంలో ప్రాక్టీసు పెట్టాలంటే భయపడతారని, ఇప్పటికైనా ఆశక్తులు మారాలని కోరుకుంటున్నానన్నారు. దీంతో పట్టణంలోని డాక్టర్లు, ప్రముఖులు, వ్యాపారులు, రాజకీయపార్టీల నాయకులు, మెడికల్‌షాపుల అసోసియేషన్ల సభ్యులు పెద్దసంఖ్యలో డాక్టర్ శశిధర్‌కు బాసటగా నిలిచారు. అనంతరం బెదిరింపులకు పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదుచేసినట్లు తెలిపారు.






# వరదబాధితులకు ఆర్థికసహాయం అందజేయాలి

**- మణుగూరు తహశీల్దార్‌కు వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3 :** మండలంలోని రామానుజవరం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి ఇండ్లు కూలిపోయి ఆస్తినష్టం జరిగిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ మంగళవారం మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డికి బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాడిష సతీష్, బాలిని లింగమ్మ, ముప్పారపు ముత్తమ్మ, నోముల రవి, గౌని సాంబ తదితరులు పాల్గొన్నారు.

# వరదముంపు గ్రామాల్లో 17హెల్త్‌క్యాంపులు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3 :** మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వరదముంపు ప్రాంతాల్లో 17హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపుల్లో డాక్టర్ శివకుమార్ వైద్యపరీక్షలు నిర్వహించి ప్రజలకు ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ప్రజలందరూ సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో పోషణ్‌మహా

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3 :** మణుగూరు మండలంలోని కూనవరం గ్రామం ఎన్టీఆర్‌నగర్ నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ్‌మహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణుగూరు సీడీపీవో జయలక్ష్మి హాజరై మాట్లాడారు. పిల్లల తల్లిదండ్రులు సకాలంలో స్కూలుకు పంపేందుకు తగుజాగ్రత్తలు తీసుకోవాలని, చదువును పిల్లలు ఏవిధంగా నేర్చుకుంటున్నారని ఎప్పటికప్పుడు పరిశీలించి టీచర్లకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్ లీలావతి, తల్లులు కౌసల్య, శిరీష, విజయ, చైతన్య, శ్రావణి, పూజ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు పనులను ఎల్ఐసీకి అప్పగించొద్దంటూ అనంతరం జరిగిన సమావేశంలో సిఐటీయూ నాయకులు నభి అన్నారు. గతంలో మాదిరిగానే సంక్షేమ బోర్డు ద్వారానే సంక్షమ పథకాల అమలు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలును ఇన్సు రెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర చట్టంలోని పెన్షన్ స్కాలర్షిప్, గృహవసతి అడ్డాలలో సౌకర్యాల కల్పనల వంటివి అమలు చేయాలని, గత ప్రభుత్వం మొటార్ సైకిల్ స్కీములను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల క్లైములను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఎల్ఓఏసీఎల్, డీసీఎల్ ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద భీమాను రూ.10లక్షలకు పెంచాలని, సహజ మరణంకు రూ.5లక్షలు, వివాహ, ప్రసూతి కానుకలను లక్షకు పెంచాలని కోరారు. ఆ మేరకు సహాయ కార్మిక శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యను ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు రామ నాగరాజు,ఎండి మహమూద్, భద్రునాయక్, నరసయ్య, లక్ష్మణ్, రాము, ప్రభుదాస్, వకీల్ నయిమ్, షకీల్, ఎన్.శ్రీనివాస్, సుజాత, శ్రీనివాస్ పాల్గొన్నారు.




# కిన్నెరసాని వరద ప్రవాహానికి ఇద్దరు మృతి



**ఇల్లెందు, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు, నాలాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద వుధృతికి కొట్టుకుపోయి అనేక మంది ప్రాణాలను సైతం విడుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లచ్చగూడెంకు చెందిన బావ, బావమరిది బందువుల శుభకార్యానికై వెళ్లి తిరిగి వస్తుండగా పినపాక మండలం ఆళ్లపల్లి సమీపంలోని కిన్నెరసాని వాగు ప్రావాహంలో చిక్కుకుని ఆదివారం రాత్రి గల్లంతయ్యారు. ఆదివారం రాత్రి ఇంటికి తిరిగి వస్తారని కుటుంబ సభ్యులు భావించిన నేపథ్యంలో సోమవారం వరకు ఇంటికి చేరకపోవడంతో బందువులను, తోటి స్నేహితుల వద్దసైతం గాలించినప్పటికీ ఆచూకీ తెలవకపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన కోరం వెంకటేశ్వర్లు,(28), దొడ్డ సాయికుమార్(25)ల ఆచూకీకై కుటుంబ సభ్యులు టేకులపల్లి మండలం బోడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఇద్దరి సెల్‌ఫోన్ సిగ్నల్స్‌ను ట్రేస్ చేయగా ఆదివారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆళ్లపల్లి మండలం రాయపాడు సమీపంలో చివరిగా సిగ్నల్స్ కట్‌ఇయినట్లు పోలీసుల గుర్తించారు. ఇద్దరూ ద్విచక్రవాహనంపై వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలపడంతో రాయపాడు కిన్నెరసాని వాగులో వరద ఉధృతికి కొట్టుకుపోయినట్లుగా భావించి పోలీసులు, డీడీఆర్ ఎఫ్ బృందాలు రెండు రోజులగా గాలింపు చర్యలను చేపట్టారు. మంగళవారం ఉదయం బోడు ఎస్సై శ్రీకాంత్, తహసిల్దార్ నాగ భవాని ఆధ్వర్యంలో కిన్నెరసాని వాగు ప్రాంతాలలో తనిఖీలు చేపట్టగా లక్ష్మీదేవిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని చింతకుంట, తోకబంద ప్రాంత సమీపంలో కోరం వెంకటేశ్వర్లు, దొడ్డ సాయికుమార్ మృతదేహాలుగా గుర్తించారు. పోలీసులకు వచ్చిన ఫిర్యాదులో బాగంగా విచారించి కుటుంబ సభ్యలకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యుల నిర్ధారణతో పోలీసులు అక్కడే పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు మృత దేహాలను అప్పజెప్పారు. ఒకే కుటుంబానికి చెందిన బావ, బావమరుదుల బందువుల శుభకార్యానికై వెళ్లి వరద ఉధృతిలో కొట్టుకుపోయి మరణించడంతో ఆగ్రామంలో విషాధ ఛాయలు నెలకొన్నాయి. కోరం వెంకటేశ్వర్లకు భార్య, రెండు సంవత్సరాల పాప ఉండగా, సాయికుమార్‌కు 9నెలల క్రితమే వివాహం జరిగినట్లు సమాచారం. ఏది ఏమైనా ఒకే గ్రామానికి ఒకే కుటుంబానికి చెందిన వారు వరద ప్రవాహంలో చిక్కి మరణించడంపై కుటుంబ సభ్యుల రోధనలు వర్ణణాతీతం.

**ఒకే కుటుంబానికి చెందిన బావ, బావమరిది రెండు రోజుల క్రితం గల్లంతు**

**బందువుల శుభకార్యానికి వెళ్లి తిరుగుప్రయాణంలో ఆళ్లపల్లి మండలం రాయపాడు వద్ద గల్లంతు**

**ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో వరద ఉధృతిలో కొట్టుకుపోయిన ఇద్దరు**

**పోలీసులు, డీడీఆర్ ఎఫ్ బృందాల విస్తృత గాలింపుతో మంగళవారం ఇద్దరి మృతదేహాల గుర్తింపు**

**కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా రెండు రోజులుగా గాలింపు**

**మృతులు భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలం లచ్చగూడెం వాసులుగా గుర్తింపు**

# గణేష్ మండపాల నిర్వహణకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**చర్ల సీఐ రాజువర్మ**

**చర్ల ప్రభాతవార్త :**
గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని చర్ల మండల పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను పోలీసు శాఖ తరుపున గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు సీఐ రాజువర్మ మంగళవారం ఒక ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో పోలీసు శాఖ వారికి అందించాలని తెలిపారు. మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ధరఖాస్తు చేసుకున్నఅనంతరం సంబంధిత స్టేషన్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని, మండపాల వద్ద అందుబాటులో ఇసుక, బకెట్ల నీళ్ళు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కిడ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడంపై పూర్తిగా నిషేధం విధించినట్లు తెలియజేశారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులు తనిఖీలు వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని, మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100ను గాని, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులుగా పూనెం కనకదుర్గ, మిడియం జయలు ఎన్నిక

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల ఐద్వా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మాజీ సర్పంచ్‌లు పూనెం కనకదుర్గ, మిడియం జయలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐద్వా దుమ్ముగూడెం మండల మహాసభ ములకపాడు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు 18 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు పూనెం కనకదుర్గ మిడియం జయలు మాట్లాడుతూ .. మండలంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని, మహిళల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యులు కొమురం భద్రమ్మ, మడివి విజయలక్ష్మి, మడకం లక్ష్మి, శ్వేత, దేవి, పార్వతి, సుశీల, సోయం నాగమణి, అలివేలు, కొండమ్మ, సావిత్రి, శోభారాణి, సీతమ్మ, కాంతమ్మ, విజయలక్ష్మి, నాగమణి ,తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు, కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.




# ప్రయివేటు సెక్యూరిటీ గార్డుల తొలగింపుకు వ్యతిరేకంగా ధర్నా

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సోలార్‌లో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న 35 మందిని తొలగిస్తూ సోలీరీస్ బీహెచ్‌ఈఎల్ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమించుకుని విధుల్లోకి తీసుకోవాలని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్‌షావళి, సిఐటీయూ జిల్లా నాయకులు ఎస్.ఏ.నభి సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట కార్మికులు, నాయకులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సింగరేణి ఏరియా ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లుకు వినతి పత్రాన్ని అందజేసి సమస్యను పరిష్కరించాలంటూ విన్నవించారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ సోలార్ ప్రాజెక్టులో పనిచేస్తున్న ప్రయివేటు సెక్యూరిటీ గార్డులను తొలగిస్తున్నట్లు సూపర్‌వైజర్ ద్వారా తెలుసుకున్నామని సింగరేణి అధికారులు వెంటనే బీహెచ్‌ఈఎల్ అధికారులతో మాట్లాడి కార్మికులందరినీ విధుల్లోకి తీసుకునేలా చూడాలన్నారు. సోలార్ ప్లాంట్‌లో ఎటువంటి దొంగతనాలు జరగకుండా, ఎండా, వాన, చలినీ సైతం లెక్కచేయకుండా ఆస్తుల పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. ఇటువంటి క్రమంలో సోలారీస్ బీహెచ్‌ఈఎల్ కక్షపూరితంగా కార్మికులను తొలగించడం సరికాదన్నారు. గడిచిన ఎనమిది మాసాలుగా నామమాత్రపు వేతనాలతో విధులు నిర్వహిస్తున్న క్రమంలో తొలగింపు మంత్రంతో కార్మికుల పొట్టలు కొట్టే ప్రయత్నం చేవద్దన్నారు. ఈ విషయంపై సింగరేణి అధికారులు వెంటనే స్పందించి కార్మికులను విధుల్లోకి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు తాళ్లూరి కృష్ణ, గాంధీ, కనకరాజు, భరత్, శివశంకర్, కే.శ్రీను, సతీశ్, చెన్నయ్య, మనోజ్, సిద్దు, కుమారస్వామి, విశాల్, వీసం ప్రసాద్ పాల్గొన్నారు.

# ఇఫ్టూ జాతీయ కమిటీ సభ్యునిగా రాంసింగ్ ఎన్నిక

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
ఇఫ్టూ జాతీయ కమిటీ సభ్యునిగా ఇల్లెందుకు చెందిన ఇఫ్టూ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.రాంసింగ్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. గడిచిన ముప్పై సంవత్సరాలుగా ఇల్లెందు పట్టణంలో ట్రాలీ డ్రైవర్‌గా ఇఫ్టూ యూనియన్‌లో చేరి నాటి నుంచి నేటు వరకు అనేక ఉద్యమాలు, పోరాటాలలో వివిధ పాల్గొనడంతో పాటుగా ఇఫ్టూలో కీలక నాయకుడిగా వ్యవహరించారు. గడచిన కొంతకాలంగా ఇఫ్టూలో ఏర్పడిన చీలికల సమయంలోనూ ఇఫ్టూ సంఘం అభివృద్ధికి కార్మికుల సమస్యల పరిష్కారంకు ఎంతో కృషి చేశారు. ముఖ్యంగా పెంకు కార్మికుల సమస్యలపై రాంసింగ్ అనేక పోరాటాలలో కార్మికులతో కలిసి పోరాటాలు చేశారు. సెప్టెంబర్ 1, 2 తేదీలలో మహారాష్ట్ర లోని పూణేలో జరిగిన భారత కార్మిక సంఘాల సమాఖ్య 8వ మహాసభలో జాతీయ నూతన కార్యవర్గాన్ని 21 మందితో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందుకు చెందిన రాంసింగ్‌కు చోటు దక్కడం పట్ల పార్టీ, కార్మిక సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

# నర్సాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సుబాష్ ఆధ్వర్యంలో రామారావుపేట, నందులచెలక గ్రామాల్లో మంగళవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యఆరోగ్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో ప్రజలను ఉద్దేశించి వైద్యాధికారి సుభాష్ మాట్లాడుతూ .. సీజనల్ వ్యాదుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



పార్కెలగండి పాఠశాల అభివృద్ధికి రూ.20లక్షల నిధులు మంజూరి



పట్వారిగూడెం పిహెచ్‌సి తనిఖీ చేసిన ఎమ్మెల్యే

*దమ్మపేట, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):*
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ నేపథ్యంలో మండలంలోని పార్కెలగండి గిరిజన గురుకుల బాలుర పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె పాఠశాల అభివృద్ధికై రూ.20లక్షల నిధులను ఎమ్మెల్యే గ్రాంట్ నుండి మంజూరి చేశారు. పాఠశాలకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించి ఆదర్శ ఆశ్రమ పాఠశాలగా తీర్చిదిద్దుతానని అన్నారు. అనంతరం అంకంపాలెం గిరిజన బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. అదే విధంగా మండలంలోని పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే జారె ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, మందులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రం దమ్మపేటలో ఇటీవల అనారోగ్య సమస్యతో వైద్యశాలలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాత్రికేయుడు చారిని జారె పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయిబాబ ఆలయం వెనుక బజారులో నాంపల్లి సక్కుబాయి వెంకటిల్లు ఇటీవల వర్షాలకు పాక్షికంగా దెబ్బతినడంతో ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమాలలో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెదవాగు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని పెద్దవాగు ప్రాజెక్టును స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కట్ట కొట్టుకుపోగా వెంటనే నిధులు మంజూరి చేసిఞ రింగుబండ పనులు చేపట్టారు. పనులు జరుగుతున్న క్రమంలో మరలా భారీ వర్షాలకు రింగుబండ కొట్టుకుపోవడంతో పరిశీలించిన జారె మాట్లాడుతూ వాతావరణం అనుకూలించిన వెంటనే యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి రైతులను ఆదుకోవాలని గుత్తేదారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను జారె పరిశీలించారు. కనీస సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పనకు అంచనా వేసి తనకు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే నిధులు మంజూరి చేపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## 5న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):*




ఈనెల 5న బికెఎంయు ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలీం పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనిదినాలు 200ల రోజులు కల్పించాలని, కూలీలకు కనీస వేతనం రూ.700లు ఇవ్వాలని, బడ్జెట్‌లో నిధులు పెంచాలని, పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, కొత్త పింఛన్లు మంజూరి చేయాలని, ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని, భూమిలేని వ్యవసాయ కూలీలకు కూలిబంధు పథకం కింద నెలకు రూ.10వేలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, జక్కం బలరాం, నూకవరపు విజయ్ కాంత్, గద్ద సూర్యకుమారి, జోసఫ్, వెంకటేశ్వరావు, రాజు, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయున్ని పరామర్శించిన జూపల్లి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):*



అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాత్రికేయుడు కోట శ్రీనుని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ మంగళవారం పరామర్శించారు. కోట ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయనతో పాటు జూపల్లి ప్రమోద్, సంధ్య రమేష్ తదితరులు ఉన్నారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):*




ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకోవడం జరిగింది. మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా తహశీల్దార్ కృష్ణప్రసాద్ పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను సీజ్ చేసి రెవెన్యూ కార్యాలయానికి తరలించారు.

## అంకంపాలెం బాలికల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

*దమ్మపేట, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అరుణ కుమారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపిసి 1(ఎస్టీ), బైపిసి 4 (ఓసి 1, బిసి 1, ఎస్టీ 2), సిఇసి 1 (ఎస్టీ), హెచ్ఇసి 1(ఎస్టీ) ఖాళీలు ఉన్నాయని ఆసక్తి గల వారు ఒర్జినల్ సర్టిఫికెట్‌లో ఈనెల 5వ తేదీన కళాశాల ప్రాంగణంలో జరుగు స్పాట్ అడ్మిషన్‌లకు హాజరు కావాలని తెలిపారు.

## అయ్యప్ప దేవాలయంలో జంట నాగులకు,అమ్మవారికి ప్రత్యేక పూజాలు

*దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,3,(ప్రభాతవార్త ;*
మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో వేంచేసి ఉన్న కనక దుర్గ అమ్మవారికి, జంటనాగదేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ కమిటి చైర్మన్ పసుమర్తి రామభద్రరావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నాగదేవతకు పసుపు,కుంకుమ, పాలభిషేకలు, అమ్మ వారికి కుంకుమ పూజా అభిషేక కార్యక్రమలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అలాగే అయ్యప్ప దేవాలయంలో వేంచేసియున్న వెంకటేశ్వర స్వామి వారికి వెండి శఠగోపురాన్ని అశ్వారావుపేట గ్రామనికి చెందిన సమయమంతుల చక్రధరావు దంపతులు ఆలయ కమిటి చైర్మన్‌కి అందించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.ప్రతి రోజు నవగ్రహాల అభిషేకం,గణపతి పూజా,ప్రతి శుక్రవారం అమ్మవారి పూజా,అన్నదాన కార్యక్రమలతో పాటు ప్రతి శనివారం వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిచదలచిన వారు ఆలయ కమిటి చైర్మన్‌ను సంప్రదించాలని ఆలయ కమిటి చైర్మన్ పసుమర్తి రామభద్రం తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరదబాధితులను ఆదుకోవాలి

– మణుగూరు వరదప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన బీజేపీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3 :**



మణుగూరులోని వరదప్రభావిత గ్రామాల్లో మంగళవారం బీజేపీ నాయకులు పర్యటించి వరదబాధితులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలని అన్నారు. వరదలవల్ల సర్వంకోల్పోయిన ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేయాలని, ప్రతి కుటుంబానికి రూ.20వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పొడియం బాలరాజు, బోగే చందర్‌రావు, ముత్యాల వెంకటేశ్వరరావు, చిర్రా సరస్వతి, పున్నం భిక్షపతి, కుంజా రామకృష్ణ, లింగంపల్లి రమేష్, పట్టా భిక్షపతి, కమసాని మధుసూదన్, గనెబోయిన శ్రీను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ద్వారానే పథకాలు అమలు చేయాలి



**దమ్మపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** సంక్షేమ బోర్డు ద్వారానే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సంక్షేమ పథకాల అమలును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్‌లను రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను తెచ్చిందని, 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టానికి సవరణలు చేసి బలహీనపరుస్తుందని అన్నారు. దీని వలన కార్మికులు నష్టపోతారని పేర్కొన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు రాకుండా చూస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ వర్కర్స్ యూనియన్ బెక్కం వెంకటేశ్వరావు, దయాకర్ శ్రీను, రాజు, కొపుల శ్రీను, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# నేడే వైరా మండల ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికలు

**పోటాపోటీగా ప్రచారం వాగ్దానాలు**
**ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఎన్నికలు**

**వైరా, సెప్టెంబర్03,ప్రభాతవార్త:** వైరా ఆర్యవైశ్య అధ్యక్షుని ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు మిట్టపల్లి కిరణ్‌కుమార్, మిట్టపల్లి రాఘవరావు పలు వాగ్దానాలతో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటర్ సభ్యుని వ్యక్తిగతంగా కలిసి ప్రచారంలో రాఘవరావు తనదైన శైలిలో ప్రచారంలో 20 సంవత్సరాలుగా ఎన్నికలు జరగడం లేదని, గతంలో సర్వసభ్య సమావేశం ఏరానపటు చేసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని వైరా మండల ఆరరనయవైశ్య సంఘం అధ్యక్ష పదవికి తొలిసారిగా ఎన్నిక జరుగుతుందని, అనుభవం ఉన్న నాకు ఓట్లు వేసి గెలిపించాలని, గతంలో చేసిన అధ్యక్షులు నిర్వహించిన కార్యక్రమాలకు లెక్కలు చూపట్టలేదని, ఇష్టానుసారం సంఘం డబ్బులను వాడుకున్నారని, ఓటర్లకు వివరిస్తూ, వారు వాగ్దానాలు నెరవేరుస్తానని నిరుపేద ఆర్యవైశ్యులను వారి కుటుంబాల విద్యార్థులకు 20% రాయితీతో ఫీజులు సైతం ఏర్పాటు చేస్తానని ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి కార్పొరేషన్ ద్వారా నిధులు తెప్పించడానికి ఎనలేని కృషి చేస్తానని ప్రకటించిన ఆరు హామీలను తూచా తప్పకుండా అమలుపరుస్తానని రాఘవరావు ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా ప్రతి మహిళ సభ్యురాలికి రూ.525లతో ఉచితంగానే సభ్యత్వం శాశ్వతంగా ఇస్తానని తెలిపారు.

అదేవిధంగా మరోపోటీ అభ్యర్థి అయిన మిట్టపల్లి కిరణ్‌కుమార్ యువత ఆర్యవైశ్య సంఘం నాయకులను కలిసి యువకుడునైన నన్ను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. 20 సంవత్సరాలుగా ఎన్నిక జరగడం లేదని వారు కూడా ఒకసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని గుర్తుంచుకోవాలని, 20 సంవత్సరాలుగా లేని అనుమానాలను వివరించడం పద్ధతి కాదని, శిథిలావస్థలో ఉన్న కళ్యాణ మండపం రీమోడలింగ్ చేసే ప్రక్రియలో ఆర్యవైశ్య సంఘం దగ్గర ఉన్న మిగిలిన రెండు లక్షల రూపాయలు కూడా కళ్యాణ మండపం అభివృద్ధికి అందించారు. ప్రతి సోదరీమణికి శాశ్వత సభ్యత్వానికి మహిళలకు రూ.525లకే ఇప్పించగలనని నిరుపేద మహిళలు 10 మంది గ్రూపుగా ఏర్పడితే భద్రాద్రి బ్యాక్ నుండి రూ.5లక్షల వరకు లోను సహకారం అందిస్తానని ఓటర్లకు వివరిస్తున్నారు. సంఘ పెద్ద నాయకులు ఎప్పుడు ఎన్నికలు జరిగినా పోటీ చేసే అభ్యర్థులను పిలిచి అభిప్రాయం సేకరించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తప్ప ఏకపక్షంగా ఎప్పుడు ఎన్నికలు జరగలేదని ఓటర్లకు వివరిస్తున్నారు. యువకుడైన నన్ను గెలిపిస్తే వైరా గాంధిచౌక్ అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి మినీ ఆడిటోరియానికి రాష్ట్ర ఆర్యవైశ్య చైర్మన్ ద్వారా సంఘానికి నిధులు ఏర్పాటు చేసి కృషి చేసి ఏర్పాటు చేసానతనని, ఆర్యవైశ్య




సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని వివరిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది అధ్యక్షుడు ఎన్నికల్లో సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం వలన ఎన్నిక అనివార్యం అవుతుంది. 1వ తారీఖు జరగాల్సిన అధ్యక్షుడు ఎన్నిక భారీ వర్షాలు తుఫాను సందర్భంగా వాయిదా పడింది. ఈ రోజు బుధవారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు. బుధవారం సాయంత్రం 5గంటల నుండి ఓట్లను లెక్కిస్తారు. ఈ ఎన్నికల్లో మొత్తం 634 మంది ఓట్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోటీ ఉండటం కూడా మంచిదేనని కొంతమంది సంఘ నాయకులు వ్యాఖ్యానించారు. ఖమ్మం, మధిర ఆర్యవైశ్య సంఘానికి చెందిన బాధ్యతలు ఎన్నిక నిర్వహిస్తారు.




## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ




**వైరా, సెప్టెంబర్03,ప్రభాతవార్త:** మేమున్నాము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఇటీవల వర్షాలు వలన ఖమ్మంలో పలు కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వారికి తమవంతు సహాయం అందించి అండగా ఉండాలని మేమున్నాము స్వచ్ఛంద సంస్థ వైరా వారు రూ.25వేలు విలువైన నిత్యవసర సరుకులు ఖమ్మంలో పలు కుటుంబాలకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివకుమార్, మస్తాన్, కార్తీక్, పవన్, ఉదయ్, రాకేష్, అఖిల్, నగేష్‌రావు, సరిత, పూజ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



సీఎంకు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘం నేతలు



**కారేపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:** ఆకేరు వరదలో మృతి చెందిన కారేపల్లి మండలం గంగారం తండా చెందిన లూనావత్ మోతిలాల్, డాక్టర్ నునావత్, అశ్విని కుటుంబాలను ప్రభుత్వపరంగా పూర్తిగ ఆదుకోవాలని, గిరిజన సంఘం నేత భూక్య వీరభద్రం సిపిఎం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గంగారం తండాలో విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు గంగారం తండా విచ్చేసిన ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని గిరిజన సంఘం సిపిఎం నాయకులు అందజేశారు మండల కేంద్రంలో ప్రజలకు వైద్య అవసర నిమిత్తం 50 పడగల ఆసుపత్రిని మంజూరు చేయాలని, పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు కల్పించాలని కోరారు, అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు మండల కార్యదర్శి కే. నరేంద్ర మండల నాయకులు వజ్జా రామారావు బానోత్ బన్సీలాల్ దాసరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నేత ఇమ్మడినీ సీఎంకు పరిచయం చేసిన పోంగులేటి



**కారేపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :** కారేపల్లి మండలంలో ఇమ్మడి తిరుపతిరావు దమ్మున్న లీడర్ అని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,సీఎం రేవంత్ రెడ్డికి పరిచయం చేశారు. ఆకేరు వాగు ప్రమాదంలో మృతి చెందిన నూనావత్ మోతిలాల్, అశ్విని కుటుంబాన్ని పరామర్శించడానికి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం కారేపల్లి మండలం గంగారం తండాకు రాగా, పొంగులేటి ప్రధాన అనుచరుడు ఇమ్మడి తిరుపతిరావు ఆ కార్యక్రమానికి ముందుగానే హాజరై, అక్కడీ ఏర్పాట్లకు పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడుతూ ఇమ్మడి తిరుపతిరావు తో తనకు చాలా ఏళ్లుగా రాజకీయంగా అనుబంధం ఉందని, నమ్మిన వారికి సాయం చేసే గుణం ఉన్న మంచి వ్యక్తి తిరుపతిరావు అని సీఎంకు చెప్పారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నవ్వుతూ ఇమ్మడి తిరుపతిరావు రాజకీయాలలో ఇంకా ఎదగాలని తాను ఆశిస్తున్నాను అన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృతమైన ఏర్పాట్లు

**కారేపల్లి, సెప్టెంబర్ 03,, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి మండలంలో మంగళవారం పర్యటించిన సందర్భంగా జిల్లా అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు నిర్వహించారు గంగారం తండాకు వెళ్లి రహదారి మార్గం అద్వానంగా ఉండటంతో రహదారి ప్రక్కన చెత్తాచెదారాన్ని తొలగించడంతోపాటు రహదారి మార్గంపై ఏర్పడ్డ గుంటలను తాత్కాలిక మరమ్మతులు చేవారు గంగారం తండాకు సుమారు 2 కిలో మీటర్ల దూరంలోని గేటు కారేపల్లి వద్దనే వాహనాలను నిలిపివేయడంతో కాలినడకనే అధికారులు ఇతర యంత్రాంగం గంగారం తండాకు చేరుకున్నారు మీడియాను సైతం పోలీసులు అడ్డకోవడంతో ఒకానోక సందర్భంలో స్థానిక మీడియాకు, పోలీస్ అధికారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# పంట నష్టపరిహారం ఎకరానికి 25వేల రూపాయలు చెల్లించాలి

**అశ్వాపురం,సెప్టెంబర్03,ప్రభాతవార్త:** మండలంలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25వేల రూపాయలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలో పంట దెబ్బతిన్న పొలాలను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు.కనీ వినీ ఎరుగని రీతిలో తుమ్మలచెరువు 8అడుగుల మేర అలుగు పారడంతో అలుగువాగు వెంబడి వున్న వరిపొలాల రైతులు తీవ్రంగా నష్టపోయారు.వరిపొలాలలో రెండురోజుల పాటు వరద నీరు ప్రవహించడంతో వరిపైరు కుళ్ళి పోయింది.ప్రస్తుతం వరినార్లు కూడా దొరికే పరిస్థితి లేదు.అలుగువాగు వెంబడి వున్న భూములు వరి పైరుకు తప్ప వేరే పంటకు అనుకూలంగా వుండవు.వెంటనే వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని,పంట నష్టపోయిన



రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,నాయకులు మేడవరపు సుధీర్,పాటి ప్రకాష్‌రెడ్డి,రామగిరి భాస్కర్,శివారపు డాక్టర్ బాబు,శ్యామల యాదగిరిరెడ్డి,వెంగళ బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొండికుంటలో నిర్మిస్తున్న రామాలయానికి భారీ విరాళం

**అశ్వాపురం,సెప్టెంబర్03,ప్రభాతవార్త:** మండలంలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి,వినాయకుడు,శివాలయం,నవగ్రహాల మంటపంతోకూడిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి గ్రామ ఆడపడుచు,హైదరాబాద్ వాస్తవ్యులు ముద్దం చంద్రకళ-లచ్చిరెడ్డి దంపతులు ఆలయ నిర్మాణ కమిటి సభ్యులకు మంగళవారం 6,16,000రూపాయలు అందజేశారు.వీటితో ఆలయ శ్రీచక్రం,మకర తోరణాలకు 2,16,000రూపాయలు, మండపంలో గ్రానైట్‌కు 3,00,000రూపాయలు, ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠరోజు అన్నదాన కార్యక్రమానికి 1,00,000రూపాయలు ఖర్చు చేయనున్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటిసభ్యులు దాతలను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి,మేడవరపు సుధీర్,రేసు బిక్షంరెడ్డి,ఎడ్ల ప్రతాపరెడ్డి,తోట రాములు,పాటి వెంకటరెడ్డి,రామగిరి భాస్కర్,తూము సత్యనారాయణ,వెంగళ బిక్షంరెడ్డి,కందాల భాస్కర్‌రెడ్డి,రామాచారి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో వచ్చిన లాభాల్లో 35 శాతం కార్మికులకు ఇవ్వండి

### సమావేశంలో ఏఐటియుసి నేతలు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో వచ్చే లాభాలలో 35 శాతం కార్మికులకు ఇవ్వాలని ఏఐటియుసీ సిగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌నాయకులు సంస్థను కోరారు. సత్తుపల్లి బ్రాంచ్ కార్యవర్గ సమావేశం ధార భీమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. వీరాస్వామి, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి గటయ్య, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ హాజరై ఈ దిగువ తీర్మాణాలను చర్చించి తీర్మాణించడం జరిగింది. గత సంవత్సరం సింగరేణిలో వచ్చిన లాభాలలో 35 శాతం కార్మికులకు ఇవ్వాలని, సత్తుపల్లి నుండి కొత్తగూడెం డ్యూటీకి తిరిగేవారికి సింగరేణి ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని, కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌కు రిఫరల్ పై వెళ్లేవారికి రవాణా సౌకర్యం కల్పించాలని, అదే విధంగా యూనియన్ నిర్మాణం గురించి చర్చిండం జరిగింది. అనంతరం జేవీఆర్ ప్రాజెక్టు ఇంజనీర్‌గా వచ్చిన డి. శ్రీనివాసరావును యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ భరణి, ఫిట్ కార్యదర్శులు బి. నర్సింహారావు, కిషోర్; సుశీల్, రాజేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కె. వెంకటేశ్వర్లు, పి. మధుకుమార్, బాలసుబ్రహ్మణ్యం, శంకర్, టి. ఉపేంద్రాచారి, సుధాకర్, శ్రావణ్, వెంకటేశ్వర్లు, నాజర్, బి సుధాకర్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్టం అంచనాల నివేధికలు సిద్ధం చేయండి

### క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండండి

### నియోజకవర్గ అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే

*సత్తుపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*



నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై గ్రామాల్లో జరిగిన నష్టాలపై అధికారులు అంచనాలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అన్నిశాఖల అధికారులకు సూచనలు చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి అన్ని ప్రభుత్వ శాకల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంగా గత నాలుగు రోజుల నుండి నియోకవర్గ వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు వాగులు, వంకలు ఉప్పొంగి పోయి

పలు పల్లపు ప్రాంతాల్లో సైతం వరద నీరు కూడా ఇళ్లల్లోకి చేరి ప్రజలు ఇబ్బందులకు గురువుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే రాఘమయి అధికారులకు వివరించారు. ఈ వర్షాలు, వరదలు మునుపెన్నడు లేని విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా వరదలు వచ్చిన దృష్ట్యా చెరువులు సైతం నిండిపోయి అలుగులు పడి , అలాగే కొన్ని ప్రాంతాల్లోని పొలాల్లో వరదనీరు చేరి పొలాలు దెబ్బతిన్న వాటిని మరియు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వైర్లు పరిశీలన చేసి ఆయా శాఖల అధికారులు వారి వారి నివేధికలను అంచనాలు సిద్ధం చేయాలని ఆమె అదికారులకు సూచించారు. అదే విధంగా వ్యవసాయశాఖ అధికారులు సైతం ఏ గ్రామాలలో ఏ ఏ పంటల నష్టం వాటిల్లిందో అధికారులు అంచనాలు సిద్ధం చేసి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చూడాలని ఎమ్మెల్యే రాఘమయి అధికారులను ఆదేశించారు. వాతావరణశాఖ మరో రెండు రోజులు వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరికలు జారీ చేయడం మూలంగా అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అధికారులకు అందుబాటులో ఉండి ప్రజలకు సహాయ, సహకారాలు అందించాలని ఆమె సూచించారు. వర్షాలు, తుఫాను ప్రభావం మూలంగా అధికారులెవరూ కూడా సెలవులు పై వెళ్లకుండా ఉండి విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటలో ఉండే విధంగా ఉండాలని ఎమ్మెల్యే డా రాఘమయి అ ధికారులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా మట్టా దయానంద్ విజయ్‌కుమార్, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌లు దోమ ఆనంద్, భాగం నీరజ, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఇరిగేషన్ శాఖ ఇఇ శ్రీనివాసరెడ్డి, డీఈలు మరియన్న, వెంకటేశ్వరరావు, విద్యుత్‌శాఖ డీఈ ఎల్. రాములు, కమిషనర్ రవిబాబు, ఎంపిడివో సీహెచ్. నాగేశ్వరరావు, తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపివో టి. కృష్ణ, ఏడిఏ శ్రీనివాసరెడ్డి, ఏవో శ్రీనివాసరావు, నియోజకవర్గంలోని ఎంఆర్‌ఓలు, ఎంపిడివోలు, ఏవోలు, ఏఈవోలు మరియు నియోజకవర్గంలోని అన్నిశాఖల అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# దివ్యాంగులకు నిత్యావసర సరుకులు వితరణ

*తల్లాడ, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*


తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం వారి ఇద్దరి కుమారులు మహేష్‌కుమార్, మనోజ్‌కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా తల్లాడ మండలంలోని 30 మంది దివ్యాంగులకు నిత్యవసర సరుకులు వితరణ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, సెక్రటరి కటికి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, సీనియర్ సభ్యులు దగ్గుల నారాయణరెడ్డి, దగ్గుల ప్రభాకర్‌రెడ్డి, సింగరికొండ సతీష్, చిట్టెం నరసింహారావు, వేమిరెడ్డి సీతారాంరెడ్డి, కోడూరు నాగేశ్వరరావు, చాపల నరసింహారావు, బాలభారతి స్కూల్ స్టాఫ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పొంగిపొర్లుతున్న లంకాసాగర్ ప్రాజెక్ట్

*పెనుబల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లాలో మధ్యతరహా జలాశయం అయిన లంకాసాగర్ ప్రాజెక్ట్ పొంగి పోర్లుతుంది. పెనుబల్లి, వేంసూరు మండలాల సాగు భూములకు ఈ ప్రాజెక్టు నీటిని అందిస్తుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుకు అలుగు పడి పొంగిపొర్లుతుంది. ప్రాజెక్ట్ సామర్థ్యం 16 అడుగులు కాగా 17.5 అడుగుల సామర్థ్యాన్ని మించి ప్రవహిస్తుంది. అధికారులు అప్రమత్తమై అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్టును చూసేందుకు పర్యాటకులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దర్శించుకుంటున్నారు. ప్రాజెక్ట్ జలకళ సంతరించుకుండటం, ఎటు చూసినా నిండు కుండలా ఉండటంతో పర్యాటకులకు ప్రాజెక్ట్ ఆకర్షణగా మారింది.






# వినాయకచవితి విగ్రహ ఏర్పాటు కోసం పోలీస్ అనుమతి తప్పనిసరి

### - గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులు

### ప్రశాంతంగా నిర్వహించుకోవాలి- కల్లూరు ఎస్సై షాకీర్

*కల్లూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*



కల్లూరు మండలంలో గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని కల్లూరు ఎస్సై షాకీర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గణేష్ మండపాల కోసం ముందుగా వారు ఏర్పాటు చేస్తున్న గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేది మొదలగు సమాచారం తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్ ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న అనంతరం స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని ఎస్సై తెలిపారు. అలాగే గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ మైక్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని, అలాగే విద్యుత్ పర్మిషన్ తీసుకోవాలని, మండలంలో ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువత, కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకుని కల్లూరు మండల పరిధిలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై షాకీర్ కోరారు.

# కొత్త కుంట చెరువుకు పడిన గండిని వెంటనే పూడ్చాలి

*కల్లూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*



భారీ వర్షాల కారణంగా కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో కొత్త కుంట చెరువుకు గండి పడింది. దీంతో నీరు వృధాగా పోవడంతో అధికారులు సత్వరమే గండిని పూడ్చాలని రైతులు కోరుతున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్

*సత్తుపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*



సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సత్తుపల్లి సెక్టారులో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళ వారం సీడిపిఓ కనకదుర్గ, సూపర్ వైజర్ సుజాతల ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం ఘనంగా ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ పిల్లలు, తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా పోషణ్ అభియాన్ కార్యక్రమాల్లో రోజువారి నిర్వహించాల్సిన కార్యక్రమాలను ఈనెల 4న విహెచ్‌ఎస్, 5, అశా, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు కలిసి జాయింట్ హోమ్ విజిట్ చేయాలని శామ్ మ్యామ్ మరియు 6 నెలల లోపు మరియు గర్భవతులు వారి యొక్క పోషకాహారాల గురించి అలాగే ఫీడింగ్ ఇచ్చే విధానాలపై తల్లులకు సీడీపీవో కనకదుర్గ వివరించారు. పోషణ అభియాన్ మాసంలో అందరినీ భాగస్వామ్యులను చేయాలని సీడీపీఓ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మీ, జక్కుల ఉషారాణి, భాగ్యలక్ష్మీ, రాజ్యలక్ష్మీ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మార్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

### భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు

**కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్డు మార్గంలో మంగళవారం పర్యటించారు.



ఖమ్మం నుండి కామేపల్లి క్రాస్ రోడ్డు మీదుగా సింగరేణి మండలం గంగారం తండాకు బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో మండల పరిధిలోని పండితాపురం నుండి కామేపల్లి క్రాస్ రోడ్డు వరకు సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై బి.సాయికుమార్ సారధ్యంలో పోలీసులు దారి పొడవున భారీ బందోబస్తు నిర్వహించారు. ఎక్కడ కూడా ఎటువంటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో కామేపల్లి మండలంలో సీఎం రేవంత్ రెడ్డి రోడ్డు పర్యటన ప్రశాంతంగా ముగిసింది.

### సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

### హస్తంతో అభివాదం చేసిన రేవంత్‌రెడ్డి



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులురాంరెడ్డి చరణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంగళవారం ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రం ఖమ్మం నుండి సింగరేణి మండలం గంగారం తండాకు యువ సైంటిస్ట్ ఆశ్విని, ఆమె తండ్రి మోతిలాల్ కు నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు రోడ్డు మార్గంలో వెళుతున్న సీఎం రేవంత్ కు కామేపల్లి క్రాస్ రోడు నుండి కారేపల్లి క్రాస్ రోడ్డు వరకు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరై స్వాగతం పలికారు. క్రాస్ రోడ్డు వద్ద పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై స్వాగతం పలకడంతో వారిని చూసి సీఎం యే కాన్వాయ్ ని ఆపారు. హస్తం చూపుతూ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి లను తమ కాన్వాయ్ లో ఎక్కించుకొని గంగారం తండా కు పరామర్శ నిమిత్తం వెళ్లారు. కాగా రేవంత్ ను చూసేందుకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీఎం స్వయంగా ఈ ప్రాంతానికి రావడంతో అభిమానులు ఆనందోత్సవంతో కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారావత్ రాంజీ నాయక్, బట్టు నాను నాయక్, అజ్మీర రాందాస్ నాయక్, దొడ్డిగర్ల సుందరం, రాయల లక్ష్మయ్య, కొర్ర రాములు, అజ్మీర అర్జున్, అజ్మీర కృష్ణ, దేవుండ్ల రామకృష్ణ, అజ్మీర రవి, అజ్మీర శివ, వరి కోళ్ల సైదులు, ఇట్ట శ్రీనివాసరావు, నల్లమోతు వెంకట నరసయ్య, గుండ్ల రమేష్, మాలోత్ బావ్ సింగ్, ముక్తి సాంబశివరావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, దారావత్ అనురాధ, కొర్రద్వాలి, యన్నమాల సుశీల, గండు సాగర్, బాలు పాల్గొన్నారు.




## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్తః**



వరద ముంపుకు గురైన సుర్దేపల్లి, రామచంద్రాపురం, కట్టుకాచారం గ్రామాలను మంగళవారం పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందరరెడ్డి సందర్శించారు. వరద ముంపుకు గురైన బాధిత ప్రజలను, పంట నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ఎస్‌కే.హుస్సేన్, గొలుసు రవి, ఎండి వాజిద్, కమదనపు ప్రవీణ్, కోటి శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, కే.వెంకటేశ్వర్లు, లింగం యలమంద, దాసరి ఉదయ్, కాసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ బైక్ ఎత్తుకెళ్ళిన దొంగలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్తః**
నేలకొండపల్లి గ్రామంలో గుర్తు తెలియని దొంగలు మోటార్ బైక్‌ను ఎత్తుకు పోయారు. ఈ విషయమై బాధితుడు పసుపులేటి రమేష్ మంగళవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసాడు. మధుకాన్ షుగర్స్‌లో ఉద్యోగం చేస్తున్న పసుపులేటి రమేష్ సోమవారం ఉద్యోగానికి వెళ్ళి వచ్చి రాత్రి తాను అద్దెకు ఉంటున్న ఇంటి ముందు బైక్‌ను పార్కింగ్ చేసి వెళ్ళాడు. మంగళవారం ఉదయం వచ్చి చూడగా బైక్ లేకపోయే సరికి చోరీకి గురైందనే అనుమానంతో స్దానిక పోలీసులకు ఫిర్యాదు చేసాడు.

## బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.. అధైర్యపడవద్దు

**-రాష్ట్ర కాంగ్రెస్ నేత పొంగులేటి ప్రసాదరెడ్డి వెల్లడి**

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్తః**





వరద తాకిడికి గురై నష్టపోయి బాధితులైన ప్రజలు, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తగిన విధంగా ఆదుకుంటుందని, ఎవ్వరు అధైర్యపడవద్దని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి వెల్లడించారు. వరద తాకిడికి నష్టపోయిన సుర్దేపల్లి, రామచంద్రాపురం, బుద్దార ం, కట్టుకాసారం గ్రామాలను మంగళవారం ఆయన సందర్శించారు. వరదల వలన నిరాశ్రయులైన ప్రజలను, పంట నష్టపోయిన రైతులను ఆయన కల్సి పరామర్శించారు. జరిగిన నష్టం గురించి అధికారులు పర్యటించి వివరాలు సేకరించి నివేదికలను తయారు చేసి ప్రభుత్వాని పంపుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, చెరువు స్వర్ణ, మామిడి వెంకన్న, మైసా శంకర్, కడియాల శ్రీనివాసరావు, కంజుల మోహనరెడ్డి, కిరణ్, ఆరెకట్ల గురవయ్య, చిట్టూరి అచ్చయ్య, గరిదేపల్లి రామారావు, పల్లెబోయిన లక్ష్మీనారాయణ తదితరులు

## బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడి అమానుషం

**మూడు కృష్ణ ప్రసాద్ నాయక్**

**కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**



వరద బాధితులను ఆదుకునే ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఖమ్మం నియోజవర్గంలో చేసిన పర్యటనను జీర్ణించుకోలేని అధికార పార్టీకి చెందిన కొందరు మాజీ మంత్రి హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, పూవ్వాడ అజయ్ కుమార్ వాహనాలపై దాడి చేయడాన్ని కామేపల్లి మండల బిఆర్ఎస్ మంగళవారం తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ వైఫల్యంతో మున్నేరు వరద ప్రభావిత ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారిని ఓదార్చేందుకు మాజీ మంత్రి హరీష్ రావు నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రతినిధి బృందం ఖమ్మం పర్యటన చేస్తుంటే దాడిచేయటం అనాగరిక చర్య అని బిఆర్ఎస్ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, అంతోటి అచ్చయ్య, వడియాల కృష్ణారెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, కాట్రాల రాంబాబు, అజ్మీర రాజు నాయక్ అన్నారు. దాడిని తీవ్రంగా ఖండించారు. చాతనైతే వరద బాధితులకు అండగా నిలవండి కానీ అండగా నిలబడేందుకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ఈ సంఘటనపై జిల్లా పోలీస్ కమిషనర్ విచారణ జరిపించి దాడికి పాల్పడ్డ వ్యక్తులపై కేసులను నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చైతన్యవంతమైన ఖమ్మం జిల్లా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ దాడిని ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మంలో వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని ఇంటింటా సరఫరా చేసిన కామేపల్లి అధికారులు

**కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో జూబ్లీ క్లబ్ వెనుక భాగంలో ఉన్న జూబ్లీ పుర కాలనీలో పారిశుద్ధ్య పనులను మంగళవారం నిర్వహించారు.

ఆ కాలనీ వాసులకు కామేపల్లి మండలంకు చెందిన వాటర్ ట్యాంకర్‌ల ద్వారా నీళ్లను ఇంటింటా సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి, ఏపిఎం కట్టా సురేంద్రబాబు, పంచాయితీ కార్యదర్శులు రమేష్, సురేష్, రాజేష్, చరణ్, రవికుమార్, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

## రైతులకు పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**
కామేపల్లి రైతు వేదికను జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు నేస్తం ద్వారా ప్రసారమైన దృశ్య శ్రావణ మాధ్యమం ను వీక్షించారు. శాస్త్రవేత్తలచే ప్రస్తుత పంటలు చీడ పురుగుల నివారణ అనే అంశంతో పాటు అధిక వర్షం పడిన తర్వాత వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపైన పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్, కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు బి.శ్రీ కన్య, జి.ఉష, పి.వేదిత, జి.దీపక్ రెడ్డి, ఏ.రవి, బి.జగదీశ్వర్ రైతులు నల్లమోతు సుధాకర్, ముల్కలపల్లి నాగేశ్వరావు, అని చిన్ని నరసింహారావు, భాగం రంగారావు, కొమ్మినేని భద్రయ్య, కాకర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# అధైర్యపడకండి ప్రభుత్వం అండగా ఉంది





- మీ కష్టాలను కన్నీళ్లను తుడవడానికి మీ దగ్గరికి వచ్చాను
- వరద ముంపు బాధితులకు భరోసా
- తక్షణమే నిరాశ్రయులకు నిత్యవసర సరుకులు
- పంటనష్టం అంచనావేసి పరిహారం ఇస్తాం
- ముదిగొండ ముంపు ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ముదిగొండ సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :** మీ కష్టాలను తీర్చడానికి, మీ కన్నీళ్లు తుడవడానికి నేను వచ్చాను. మీరు అధైర్యపడకండి. ఇందిరమ్మ ప్రజా ప్రభువ్వం మిమ్మల్ని ఆదుకుంటుందని వరద ముంపు ప్రాంతాల బాధితులకు డిప్యూటీ సీయం భట్టి విక్రమార్క ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం, పండ్రేగుపల్లి గ్రామాలలో మున్నేరు వరద ముంపు ప్రాంతాలను ఆయన సందర్శించి పరిశీలించారు. న్యూ లక్ష్మీపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పెద్దబొంగు వీరబాబు, పల్లెపొంగు కళావతి ఇండ్లలోకి నీరు చేరడంతో తడిసిన వస్తువులను పరిశీలించి వారికి ధైర్యం చెప్పారు. తక్షణమే ప్రభుత్వం నుంచి నిత్యావసర సరుకులను ఇప్పిస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఎస్సీ కాలనీకి వరద ముంపు రాకుండా శాశ్వత పరిష్కారం చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఆయనకు విన్నవించారు. అనంతరం పండ్రేగుపల్లిలో మున్నేరు కరకట్ట తెగి ఇండ్లలోకి నీరు వచ్చి డబుల్‌బెడ్ రూమ్ కాలనీని సందర్శించరు. వర్షాలకు దెబ్బతిని కూలిపోయిన వజీర్‌పాషా రేకుల ఇంటిని పరిశీలించి బాధితులకు మనోధైర్యం కల్పించారు. కరకట్ట తెగి నీట మునిగిన పంట పోలాలను పరిశీలించి రూతులకు నేనున్నానంటూ అభయమిచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులను పంపించి ప్రాథమికంగా పంట నష్టం అంచనా వేసిన తరువాత పరిహారం అందచేస్తామని హామీ ఇచ్చారు. పండ్రేగుపల్లితండాలో వర్షానికి కూలిపోయిన 132కెవి హై టెన్షన్ టవర్‌ను పరిశీలించి యుద్ద ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని ఏడిఇ బాబునాయక్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా వరద బాదితులకు నిత్యావసర సరుకులు అందచేయాలని తాహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి కి సూచించారు. నీట మునిగిన పంట పొలాల వివరాలు నష్టం అంచనాలు వెంటనే తయారుచేసి ప్రాథమిక నివేదిక పంపించాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశిచారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ముదిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలంలోని గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలలోని ప్రజలు సమస్యలు తెలియ జేయడానికి ఐటిడిఏ కార్యాలయంలో భారీ వర్షాలు, వరదలు 2024 కంట్రోల్‌రూం ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలోని వరద ముంపునకు గురయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని, అలాగే గ్రామాలలోని ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయం భద్రాద్రికొత్తగూడెం 9392919743, భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743232444, 7981219425 వరదల కంట్రోల్ రూం నెంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

## రోజుకు 14 లక్షల ఓబీ తొలగించాలి

- ఇకపై రోజుకు కనీసం 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి
- ఐదు కొత్త గనుల ప్రారంభానికి సన్నాహాలు ముమ్మరం చేయాలి
- వర్షాకాలపు జాగ్రత్తలు పటిష్టంగా చేపట్టాలి
- అన్ని ఏరియాల జీఎంలతో సమీక్షించిన సీఎండీ బలరాం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:**



ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా ఈ నెలలో రోజుకు కనీసం రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని సీఎండీ బలరాం అన్ని ఏరియాల జీఎంలను ఆదేశించారు. బొగ్గు ఉతనపత్తిలో రక్షణ నాణ్యతకు పెద్ద పీట వేయాలని ఆయన సూచించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాలో జీఎంలతో నెలవారి ఉత్పత్తి సమీక్షను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఏరియా ఉత్పత్తి వివరాలపై గనుల వారీగా సమీక్షించారు. లక్ష్యాలు సాధించడానికి ఇటీవల కురిసిన వర్షాలు కొంత కారణమని జీఎంలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుకోవడానికి ప్రణాళికా బద్దంగా పనిచేయాలన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించాల్సి ఉన్న కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్, ఇల్లెందు రొంపేడు, ఓపెన్ కాస్ట్, బెల్లంపల్లి గోలేటి ఓపెన్ కాస్ట్, రామగుండం కోల్ మైన్‌కు సంబందించిన అన్ని పెండింగ్ పనులు వేగంగా పూరినత చేయాలని కోరారు. కొతనత అనుమతుల సాధనకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఒడిసా రాష్ట్రంలో సింగరేణి సంస్థ ప్రారంభించాల్సిన నైనీ బొగున బ్లాక్‌పై కూడా ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎంలు ఎస్‌డీఎం సుభాని, జక్కం రమేష్, రవి ప్రసాద్, కొత్తగూడెం కార్పోరేట్ నుంచి వివిధ విభాగాల జీఎంలు, అన్ని ఏరియాల మేనేజర్లు పాల్గొన్నారు.



## కన్నులపండుగగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్స వమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్స వమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సే నపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనం తో కళ్యాణతంతు ముగిసింది. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# విద్యార్థుల్లో సాహిత్యాభిలాషను పెంపొందించాలి : కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్3 – ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సాహిత్యాభిలాషను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంగళవారం పాతకొత్తగూడెంలోని ఆనందఖని పాఠశాలలోని ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రంలో తెలంగాణ సాహిత్య పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర స్వరూపం అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతు జిల్లా సాహిత్యానికి ఘనచరిత్ర ఉందని, ఉపాధ్యాయులు దానిని విద్యార్థులకు అందించాలన్నారు. సాహిత్యం విద్యార్థుల మనో వికాసానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వ రాచారి, సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డా.జుర్రు చెన్నెయ్య, నవలిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌బాబు, కన్వీనర్ డా.సిద్దాంతపు ప్రభాకరాచార్యులు, సాహిత్యాభిలాషులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ వైద్యునికి బెదిరింపులు...

## విలేఖరి పై కేసు నమోదు

**మణుగూరు, ప్రభాతవార్త**

మణుగూరు పట్టణంలో ప్రయివేట్ వైద్యం నిర్వహిస్తున్న డాక్టర్ శశిధర్ ను డబ్బుల కోసం బెదిరిస్తూ ఆవేదనకు గురి చేసిన వ్యక్తి పై కేసు నమోదు అయ్యింది. ఈ మేరకు మణుగూరు సి ఐ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసారు. డాక్టర్ శశిధర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఓ దినపత్రిక విలేకరి మాచర్ల శ్రీనివాస్ తో పాటు మరి కొందరు అజ్ఞాత వ్యక్తులపై బెదిరింపు కేసు నమోదు చేసినట్లు సీఐ సతీష్ కుమార్ ప్రకటన లో పేర్కొన్నారు

# యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

**ముందస్తు చర్యల వల్ల మూడు వేల మందిని రక్షించాం**

**రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలు**

**వరద ప్రాంతాల్లో ఆహారం,త్రాగునీరుకు ఏలోటు రావద్దు**

**రెవిన్యూ,విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
కష్ట కాలంలో ఉన్న ప్రజలను కాపాడుకునేందుకు వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని రెవిన్యూ, విపత్తు నిర్వహణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులన ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలు సహాయక చర్యలపై ఒక వైపు తన నియోజకవర్గం పాలేరులో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తూనే మరోవైపు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితులను మంగళవారం ఆయా జిల్లా కలెక్టర్లతో టెలిఫోన్‌లో సమీక్షించారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో పర్యటించారు. గంట గంటకు హైదరాబాద్‌లోని విపత్తుల నిర్వహణ విభాగం అధికారులతో మాట్లాడుతూ అప్రమత్తం చేస్తూ వారికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు కొనసాగించాలని మంత్రి ఆధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ విభాగంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు వస్తున్న ఫిర్యాదులు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం, ఆస్తినష్టం వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పూర్తి వివరాలను జిల్లాల నుంచి తెప్పించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 107 గ్రామాల్లో 67వేల మంది భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభావితమయ్యారని, ఇందులో ఒక ఖమ్మం జిల్లాలోనే 49వేల మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 133పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 10538 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల 3039 మందిని రక్షించుకోగలిగామని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఇప్పటి వరకు 44 ఇండ్లు పూర్తిగా దెబ్బతినగా 600 ఇండ్ల వరకు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. అయితే ఇండ్లు పూర్తిగా కోల్పోయిన వారికి కొత్తగా మంజూరు చేయాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 51 బ్రిడ్జిలు, 249 కల్వర్టులు, 166 ట్యాంక్‌లు దెబ్బతిన్నాయని 13,342 జీవాలు మృతి చెందాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం త్రాగునీరుకు ఏలోటు లేకుండా అందించాలని ఆదేశించారు.

వరద బాధితులు ఎదురు చూడవల్సిన పరిస్దితులు కల్పించకుండా సమయానికి ఆహారాన్ని అందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖంపట్టిన నేపథ్యంలో అసలైన సవాలు ఇప్పుడు ఎదురవుతుందని మానవీయ కోణంలో సహాయచర్యలు ఇప్పుడు ఎదురవుతుందని మానవీయ కోణంలో సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, పసిపిల్లలు,దివ్యాంగుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మరికొన్ని రోజులు ఇదే విధంగా అప్రమత్తంగా ఉండాలని, నష్టపోయిన వారందరిని ఆదుకుంటూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరు మళ్లీ సాధారణ జీవితం గడిపేలా శరవేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గడంతో వరదలు తగ్గుముఖం పట్టి బురదమయమైన ప్రాంతాల్లో అంటువ్యాదులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే వ్యకాస ధర్నాను జయప్రదం చేయండి

**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల మండల కేంద్రంలోని కోటి ముత్యాలరావు అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) మండల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘ నిర్మాణ బాధ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. పేదలు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ,గ్రామీణ ఉపాధి హామీ పని 200 రోజులు కల్పించాలని, ఉపాధి హామీ కూలీలు రోజుకు వేతనం రూ.700లు, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలని, సాగులో ఉన్న పోడు భూములన్నింటికి పట్టాలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికి తెల్ల రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, తదితర డిమాండ్‌లతో కలెక్టర్ కార్యాలయం ముందు ఈ నెల 5న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, వ్యకాస నాయకులు చల్లా లక్ష్మీనారాయణ, కట్టం నాగేశ్వరరావు ఉప్పలూరి నాగరాజు, కోడిరెక్కల రాజారావు, రామారావు, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గూండాల దాడి అమానుషం

**-సోయం రాజారావు**

**చర్ల, ప్రభాతవార్త :**
ఖమ్మం వరద బాధితులను పరామర్శించడానికి వచ్చి నిత్యావసరాల సరుకులు పంచుతుంటే జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ గూండాలు మూకుమ్మడిగా ఒక్కసారిగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరుహరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్‌ల కాన్వాయ్‌పై రాళ్ళ దాడి చేయడం అనుమాషమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు సోయం రాజారావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి దాడులు చేయించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ రౌడీల పాలన చేస్తున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక వరద బాధితులకు సాయం చేయలేక ఎమ్మెల్యేలపై దాడి చేయడం మంచి పద్దతి కాదని హితవు పలికారు.

## బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండించిన మాజీ ఎంపీపీ

**అశ్వాపురం,సెప్టెంబర్03,ప్రభాతవార్త.**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సూర్యాపేట,మహబూబాబాద్,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సర్వం కోల్పోయిన బాధితులను పరామర్శించేందుకు మంగళవారం ఖమ్మం చేరుకున్న బీఆర్ఎస్ మాజీమంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్,హరీష్‌రావు,సబితా ఇంద్రారెడ్డి,జగదీశ్వర్‌రెడ్డి,మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు వాహనాలపై కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం హేయమైన చర్యగా మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి పేర్కొన్నారు.మొండికుంటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు సాయం చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు చేతకాక,సాయం చేసేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకుల వాహనాలపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు.ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని,కాంగ్రెస్ నాయకులు ఎన్ని దాడులకు పాల్పడ్డా,ప్రజలవద్దకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అడ్డుకోలేరన్నారు.జరుగుతున్న పరిణామాలను ప్రజలు నిషితంగా గమనిస్తున్నారని,సరైన సమయంలో కాంగ్రెస్ నాయకులకు తగిన శాస్తి జరుగుతుందన్నారు.

## నర్సాపురం జడ్పీఎస్ఎస్ హెచ్ఎంగా బెక్కంటి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాదిరెడ్డి, నాగలక్షమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బెక్కంటి శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు గోళ్ళ వెంకటేశ్వర్లు గత నెల 31న ఉద్యోగ విరమణ చేయడంతో ఉన్నతాధికారులు బెక్కంటి శ్రీనివాసరావును పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా నియమించారు. దీంతో ఆ పాఠశాల ప్రధానోపాద్యాయుడిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావును అభినందించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పాఠశాలలోని విద్యార్థులకు మౌళిక సదుపాయాల కల్పన, గుణాత్మక విద్య అందించేందుకు తన వంతు కృషి చేస్తానని పాఠశాలలోని తోటి ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలను అన్ని రంగాల్లో ముందుండేలా ప్రయత్నిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరి చిలకమర్రి శ్రీనివాస్, ఉపాధ్యాయులు చుక్కా శ్రీనివాసరావు, సీ.హెచ్.అనిల్‌కుమార్, టీ.వీ.రమణ పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ద్వారానే భవన కార్మికులకు పథకాలు అమలు చేయాలి




**-సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల ధర్నా**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు అమలు అవుతున్న నాలుగు రకాల సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్‌లను ప్రభుత్వం రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు మంగళవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జీ.పద్మ మాట్లాడుతూ ... కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు తెచ్చిందని, 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టానికి సవరణలు చేసి బలహీన పరుస్తుందని, కేంద్రం తీసుకొచ్చిన చట్టం ద్వారా ఏర్పడిన రాష్ట్రాల సంక్షేమ బోర్డులన నీరు గార్చే విధంగా ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని ఆమె దుయ్యబట్టారు. కార్మికుల భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వం బోర్డులోని నిధులను ఖర్చు చేస్తుందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం వాడుకున్న రూ.1350 కోట్లు కార్మికుల సంక్షేమ బోర్డులో జమ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ ఆధార్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు నారాయణమేస్త్రీ, సుధాకర్, రాంబాబు, ముత్యాలరావు, మట్టా అర్జున్, జెట్టి అశోక్, నాగిరెడ్డి నర్సింహారావు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవాలి

**- మణుగూరు వరదప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన బీజేపీ నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3 :**
మణుగూరులోని వరదప్రభావిత గ్రామాల్లో మంగళవారం బీజేపీ నాయకులు పర్యటించి వరదబాధితులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం వరదబాధితులను ఆదుకోవాలని అన్నారు. వరదలవల్ల సర్వంకోల్పోయిన ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేయాలని, ప్రతి కుటుంబానికి రూ.20వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పొడియం బాలరాజు, బోగే చందర్‌రావు, ముత్యాల వెంకటేశ్వరరావు, చిర్రా సరస్వతి, పున్నం భిక్షపతి, కుంజా రామకృష్ణ, లింగంపల్లి రమేష్, పట్టా భిక్షపతి, కమసాని మధుసూదన్, గనెబోయిన శ్రీను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల ఓరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఏరియా జీఎం

**రుద్రంపూర్, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లకు ఓరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ఏరియాలోని రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఏరియా జీఎం శాలెంరాజు ప్రారంభించారు. ఈ నెల 12వ తేదీ వరకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీరో యాక్సిడెంట్, ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో బొగ్గు ఉత్పత్తి చేసి, రవాణాకు సహకరించాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి ఎంవీటీసీ మేనేజర్‌లు లక్ష్మణ్, వీటీసీ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.